TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY


న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు..

..ఎడిటర్ డెస్క్ 94916 23567

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 29 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | సోమవారం 29 - 6 - 2026 | పేజీలు : 8 | వెల : రూ.4/-



మళ్లీ భగ్గుమన్న

## పశ్చిమాసియా

- కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు

**ఇంటర్నెట్ న్యూస్,జూన్28**

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. కువైట్, బహ్రెయిన్‌లలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. కువైట్‌లోని అలీ అల్ సేలం ఎయిర్‌బేస్, బహ్రెయిన్‌లోని పోర్ట్ సల్మాన్‌లో ఉన్న అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్‌పై ఈ దాడులు జరిగినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ధృవీకరించింది.



టెక్ రంగంలో

## కొత్త సవాల్

**ఇంటర్నెట్ న్యూస్,జూన్28**

టెక్ దిగ్గజం గూగుల్, సోషల్ మీడియా సంస్థ మెటాకు ఊహించని షాక్ ఇచ్చింది. తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడల్ అయిన 'జెమినీ' వాడకంపై మెటాకు పరిమితులు విధించింది. ఏఐ ప్రాజెక్టుల కోసం మెటా అడిగినంత భారీ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని అందించడంలో గూగుల్ విఫలం కావడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.

ప్రధాని మోదీకి సీషెల్స్

# అత్యున్నత పురస్కారం

**'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హెరైజన్'.. మోదీకి అత్యున్నత పురస్కారం ప్రదానం చేసిన సీషెల్స్**

- 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హెరైజన్' అవార్డుతో సత్కారం
- పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం
- సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత
- మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని



**న్యూఢిల్లీ,జూన్28,**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హెరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది.ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ఉన్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యటనలో భాగంగా ఆయన సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధానికి స్టేట్ హౌస్‌లో గౌరవ వందనం లభించింది.ఈ సందర్భంగా, 'మేడ్ ఇన్ ఇండియా' ఫాస్ట్ ప్యాట్రోల్ వెసెల్ (ఎఫ్‌పీవీ) పీఎస్ లెస్ప్వార్‌తో పాటు ఆరు అంబులెన్స్‌లు, 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు ప్రధాని మోదీ అందజేశారు. ఈ సహాయం సీషెల్స్ సముద్ర నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. అనంతరం ఇరు దేశాల నేతలు కలిసి సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన 'కోకో డి మెర్' మొక్కను నాటారు.కాగా, ప్రధాని మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు రావడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో ఆహార భద్రతకు చేసిన సేవలకు గాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) అత్యున్నత పురస్కారం 'అగ్రికోలా మెడల్' అందుకున్నారు. గతంలో 2018లో సియోల్ శాంతి బహుమతి, ఐక్యరాజ్యసమితి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డులు కూడా ఆయనను వరించాయి.

ప్రతి చిన్నారికి పోలియో

# చుక్కలు వేయించాలి

- 0-5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి
- పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్28,**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని, 0–5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని, చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి, బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం, పోలియోరహిత భారతదేశం కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

# పుంజుకుంటున్న రుతుపవనాలు..

- రుతుపవనాల విస్తరణకు సానుకూల పరిస్థితులు
- బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి లేకపోవడమే కారణం
- జులై మొదటివారంలో భారీ వర్షాలు

**హైదరాబాద్,జూన్28,()**

ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాలు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్నప్పటికీ.. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది.



రేవంత్ రెడ్డి చేస్తున్న దుర్మార్గాలు

# ఆయనకు కనపడట్లేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,జూన్28,()**

వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం పాల్గొన్నారు. తెలంగాణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రుడిలా మారిపోయారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న దుర్మార్గాలు ఆయనకు కనపడట్లేదని ఆయన పేర్కొన్నారు. 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారినా, అందులో ఒకరు కాంగ్రెస్ బీ-ఫామ్ మీద ఎంపీగా పోటీ చేసినా స్పీకర్ కి ఏమీ పట్టట్లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. వికారాబాద్ అడవుల్లో 12 లక్షల చెట్లు



నరికేసి దామగుండం నేవీ రాడార్ స్టేషన్ కడతామంటే నాడు కేసీఆర్ ఒప్పుకోలేదు. కానీ నేడు మోదీ ఒక్క మాట అడగగానే, బెయిల్ క్యాన్సిల్ అవుతుందనే భయంతో రేవంత్ రెడ్డి 2,900 ఎకరాలు అప్పగించారని ఆయన పేర్కొన్నారు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ

# పునరుద్ధరణ కావాలి



- జాతీయ ఇమ్యునైజేషన్ డేలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం
- పిల్లల పెంపకంలో తండ్రులు కూడా బాధ్యత పంచుకోవాలని సూచన
- సంతానాన్ని భారంగా కాకుండా సంపదగా చూడాలన్న ముఖ్యమంత్రి

**అమరావతి,జూన్28,**


రాష్ట్రంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ తిరిగి రావాలని, పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని, తండ్రులు కూడా ఆ బాధ్యతను పంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంతానాన్ని భారంగా చూసే ధోరణి పోయి, వారిని సంపదగా భావించే పరిస్థితి రావాలని ఆయన ఆకాంక్షించారు. జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

# అది ప్రభుత్వమా, గూండాల రాజ్యమా?

- అమరావతిలో వైసీపీ నేతలపై జరిగిన దాడిని ఖండించిన జగన్

**అమరావతి,జూన్28**

రాష్ట్రంలో ప్రభుత్వం నడుపుతున్నారా లేక గూండాల రాజ్యాన్ని కొనసాగిస్తున్నారా? అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతిలో ప



ర్యటిస్తున్న వైసీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.

# తిరుమలలో భారీ రద్దీ

**భక్తుల సౌకర్యార్థం చర్యలు తీసుకుంటున్న టీటీడీ**

**తిరుమల,జూన్28**

,శ్రీవారి దర్శనార్థం తిరుమల కొండకు భక్తులు పోటెత్తడంతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. దృష్టిలో ఉంచుకుని, సోమవారం జారీ చేయాల్సిన శ్రీవారి కరెంట్ బుకింగ్ టికెట్లతో పాటు, వీఐపీ సిఫార్సు లేఖలపై కేటాయించే దర్శనాలను రద్దు చేస్తున్నట్లు

పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం

# అందించడమే లక్ష్యం

- స్మార్ట్ కిచెన్లపై జగన్ ఆరోపణలను ఖండించిన మంత్రి లోకేశ్
- ఉన్నవారి ఉపాధికి ధోకా లేకుండానే అదనపు ఉద్యోగాలు కల్పిస్తున్నామని వెల్లడి
- కుక్-కమ్-హెల్పర్ల వేతన బకాయిల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టీకరణ



**అమరావతి,జూన్28,**

ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్ల వ్యవహారంపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఎవరి ఉపాధి పోదని, పైగా కొత్త ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు రుచి, శుచితో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు.ఉపాధి కల్పనపై మాట్లాడుతూ.. "వైఎస్సార్ కడప జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు స్మార్ట్ కిచెన్లు ప్రారంభించాం. వాటి పరిధిలోని 233 మంది కుక్-కమ్-హెల్పర్లు యథావిధిగా తమ విధుల్లో కొనసాగుతున్నారు.



స్థిరంగా బంగారం

# ధరలు

- భారత మార్కెట్లో స్థిరంగా బంగారం, వెండి ధరలు
- హైదరాబాద్‌లో రూ.1,43,950 వద్ద 24 క్యారెట్ల బంగారం

**హైదరాబాద్,జూన్28,(**

భారతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఆదివారం స్థిరంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హెచ్చుతగ్గుల అనంతరం, (జూన్ 28న) పసిడి ధరల్లో ఎటువంటి మార్పు నమోదు కాలేదు. ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడల్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,43,950 వద్ద నిలకడగా ఉంది.

# ఖానాపురంలో చిరుత పులి కలకలం
## భయాందోళనలో ప్రజలు



ఖానాపురం జూన్ 28(నమస్తే భారత్ ): ఖానాపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫామాయిల్ తోటలో ఆదివారం ఉదయం చిరుత పులి సంచారం కలకలం రేపుతోంది. మనుబోతులగడ్డ, పోచారం అటవీ ప్రాంతాల నుంచి నక్కల వర్రే కాలువ వెంబడి పులి వచ్చినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన ఓ వ్యక్తికి చిరుత పులి కనిపించినట్లు సమాచారం. పామాయిల్ తోట సమీపంలోని రైస్ మిల్ సీసీ కెమెరాలో చిరుత సంచరించినట్లు రికార్డ్ అయింది. ఈ ఘటనకు సంబంధించిన ఓ వీడియో గ్రామంతో పాటు మండలంలోని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. చిరుత పులి సంచారం సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. చిరుత పులి కనిపించినట్లు చెబుతున్న ప్రాంతంలో పాదముద్రలు, ఇతర ఆనవాళ్ల కోసం దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా పొలాలు, అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని అధికారులు ,ప్రజాప్రతినిధులు సూచిస్తున్నారు. చిరుత సంచారం ఖానాపురం, రాగంపేట, పరిసర గ్రామాల భయాందోళనలు నెలకొన్నాయి.

**అప్రమత్తంగా ఉండాలి :**
**నర్సంపేట ఎఫ్ ఆర్ ఓ నరేష్**

నర్సంపేట రేంజ్ పరిధిలోని ఖానాపూర్ మండలంలో, గూడూరు వన్యప్రాణి విభాగానికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో చిరుతపులి సంచారం ఉన్నట్లు సమాచారం అందిందని నర్సంపేట ఎఫ్ ఆర్ ఓ నరేష్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అడవి ప్రాంతాలలో పశువులు, గొర్రెలను మేపడానికి అనుమతించకూడదు. మహిళలు మరియు పిల్లలు సాయంత్రం ఆలస్య సమయంలో మరియు రాత్రివేళల్లో ఒంటరిగా తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరైనా చిరుతపులి సంచారాన్ని గమనించినట్లయితే, దానికి ఎలాంటి హాని కలిగించకుండా వెంటనే అటవీ శాఖ 1926 టోల్ ఫ్రీ నెంబరుకు గాని , పోలీసు శాఖ 100 నెంబరు కు సమాచారం అందించాలన్నారు. వన్యప్రాణులకు హాని కలిగించడం లేదా వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 నిబంధనలను ఉల్లంఘించడం చట్టపరమైన చర్యలకు దారి తీస్తుంది.

# జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన
## శ్రీ వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ శాసనసభ్యులు
## - డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ





నమస్తే భారత్ షాద్ నగర్ జూన్28: జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ శ్రీమతి స్రవంతి గారు షాద్ నగర్ బస్ స్టాప్ లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరంలోని పిల్లలందరికీ పోలియో చుక్కలు మున్సిపల్ చైర్మన్ అగునూరి బసవేశ్వర్ గారు, షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కౌన్సిలర్లు పెంటయ్య, మురళీమోహన్ , ఎస్పీ శివ, సంతోష్ బాయ్, ప్రవీణ్ , రాజు నాయక్ , బచ్చుల నరేష్ మొదలగు కౌన్సిలర్లతో మరియు తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట్రామిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మొదలగు వారితో పోలియో చుక్కలు ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ వేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరంలోని పిల్లలందరూ కూడా పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలి అని, రెండు పోలియో చుక్కలు నిండు జీవితాన్ని అంగవైకల్యం లేకుండా కాపాడుతాయని తెలియజేశారు. అందువలన ప్రతి ఒక్కరూ 0 నుండి 5 సంవత్సరం పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మా వైద్య సిబ్బంది ఈరోజు పిల్లలందరికీ బూతులలో పోలియో చుక్కలు వేసి, రేపు,ఎల్లుండి అనగా సోమవారం మరియు మంగళవారము హౌస్ టు హౌస్ తిరిగి పర్యవేక్షణ చేసి, మిస్సయిన వారికి పోలే చుక్కలు వేస్తారని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ బృందము పకడ్బందీగా ఏర్పాటు చేసిన ఈ పోలియో కార్యక్రమంలో మన షాద్నగర్ డివిజన్లో 35, 267 మంది పిల్లలకు చుక్కలు వేయనున్నారు అని, ఈ పోలియో చుక్కలు వేయడానికి డివిజన్లో 290 బూతులను ఏర్పాటు చేశారని, ఈ బూతులను పరిశీలించడానికి 30 రూట్లు ఏర్పాటు చేసి, రూటు సూపర్వైజర్ లను అరేంజ్ చేశారని, అన్ని బూతులలో 1160 మంది



సిబ్బంది (ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు ఆశాలు మరియు వాలంటీర్లు ) పనిచేస్తున్నారు అని, ఇవి కాక షాద్ నగర్ రైల్వేస్టేషన్లో మరియు షాద్ నగర్ బస్ స్టాప్ లో మొత్తం 11 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేశారని, మరియు షాద్నగర్ డివిజన్లో 6 మొబైల్ టీమ్లు ఏర్పాటుచేసి, ఈ మొబైల్ టీమ్లతో కంపెనీలలో, కన్స్ట్రక్షన్స్ సైట్ లలో, ఇటుక బట్టీలలో, గుడిసెలలో మరియు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న వారి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నారని షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు , మున్సిపల్ చైర్మన్ అంగునూరు బసవేశ్వర్, మునిసిపల్ వైస్ చైర్మన్ నందమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, కౌన్సిలర్లు పెంటయ్య , మురళీమోహన్, సంతోష్ బాయ్, ప్రవీణ్, రాజు నాయక్ ,బచ్చల నరేష్, ఎస్ పి శివ , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్ , సుజీవన్ , తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీఖాన్, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ , ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, నాగమణి, తంగేడుపల్లి శంకర్ , మంగ అశోక్, జయప్రకాష్, రవితేజ , నీరటి వాసు , శశిధన్ , ఏఎన్ఎంలు మరియు ఆశాలు మొదలగువారు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్
# ఇండ్లను కేటాయించాలి

### సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్



నమస్తే భారత్ షాద్ నగర్ జూన్ 28:సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆదివారం నాడు సందర్శన ఈ సందర్భంగా పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ అన్నారు వెంటనే ఆ సమస్యలను మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని అదేవిధంగా అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ఇల్లు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారని అందుకు వారు డబుల్ బెడ్ రూమ్ కు రాకుండా ఇంటికి తాళాలు వేశారన్నారు ఇల్లు లేని వారు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇయ్యలేదని అందుకు వారువచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్నారు కానీ వారికి డబల్ బెడ్ రూమ్ కేటాయించలేదన్నారు నిజమైన అర్హులైన వారి జాబితా కేటాయించడంలో ప్రభుత్వం పాలకవర్గం పూర్తిగా విఫలమైన అని ఆయన విమర్శించారు అదేవిధంగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన వారికి కరెంటు సౌకర్యం మంచినీటి వసతి పూర్తిస్థాయిలో లేదని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మున్సిపల్ అధికారులు పట్టించుకునే నాధుడే లేదని ఆ వార్డులో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు మరుగునీళ్లు పోతున్న దుసితి ఉందన్నారు అదేవిధంగా రాత్రిపూట దొంగల బెడద ఎక్కువైంది అన్నారు కాబట్టి పోలీసులు పెట్రోలింగ్ దస్తిని రాత్రి వేళలో నిర్వహించాలని కాల్నేనివాసులు తమ




దృష్టికి తీసుకువచ్చారన్నారు స్థానికులు కాకుండా మరియు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికుల కూడా ఉత్తరప్రదేశ్ బీహార్ రాజస్థాన్ ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వాళ్లు కూడా ఉంటున్నారు ఎక్కువమంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్నారని ఇల్లు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం కాదు ఇల్లు లేని వారికి గుర్తించి డబుల్ బెడ్ రూమ్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎమ్మెల్యే చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ పేదలకు అందే విధంగా పూర్తిస్థాయిలో చొరవ తీసుకొని విశారణ చేసి అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ఆయన అన్నారు అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో మధ్యలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంచినీటి వసతి కల్పించాలని డ్రైనేజీ వ్యవస్థ ఉన్న అది పూర్తిస్థాయిలో లేదన్నారు వెంటనే సంబంధిత మున్సిపల్ పాలకవర్గం అంటే సమస్యలను పరిష్కరించాలి అని లేనిచో దపాలవారిగా ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి లక్ష్మి పారిజాత రాజు ఆంజనేయులు గౌడ్ లక్ష్మి మహమ్మద్ బాబు అంజమ్మ పార్వతమ్మ కావాలి రాజు శీను కే మహేశ్వరి ఎస్ లక్ష్మి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకానికి గండి?
## టార్గెట్ పేరుతో తప్పుడు టికెట్లు జారీ చేసిన కండక్టర్
## కండక్టర్ ను నిలదీసిన సీసీ కెమెరా టెక్నీషియన్ స్టూడెంట్
## సౌమ్య-మహిళ ఆగ్రహం, విచారణకు డిమాండ్

నమస్తే భారత్ షాద్ నగర్ జూన్28:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో కొందరు కండక్టర్లు వ్యవహారశైలిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రయాణికులు ఎక్కిన ప్రదేశానికి బదులుగా వేరే స్టాప్ నుంచి టికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తాజాగా ఓ మహిళ స్వర్ణభారత్ ట్రస్ట్ లో సీసీ కెమెరా టెక్నీషియన్ గా నేర్చుకుంటున్న సౌమ్య అనే మహిళ ఆరంగర్ నుంచి మదనపల్లిలో దిగవలసిన ఆమెకు కండక్టర్ అక్కడ స్టాప్ లేదు అనడంతో ఆ మహిళ ఆరంగర్ నుండి శంషాబాద్ వరకు టికెట్ ఇవ్వండి అని కండక్టర్ ను కోరింది. కండక్టర్ మాత్రం శివరాంపల్లి నుండి కిషన్ గూడ వరకు టికెట్ ఇచ్చారు. వెంటనే కండక్టర్ ను ఆ మహిళ
నేను శివరాంపల్లి లో బస్సు ఎక్కలేదు..? అక్కడి నుడి మాకు టికెట్ ఎందుకు కొట్టారు. అని నిలదీసింది. అలాగే శివరాంపల్లి లో బయలుదేరిన బస్సు టైమ్ ఏంటి నాకు అందించిన టికెట్ టైమింగ్ చూడండి అని ప్రశ్నించింది.ఆ కండక్టర్ మేము ఇలాగే టికెట్ ఇస్తాం ఎవరు చెప్పుకుంటావో చెప్పుకో... మా ఫోటో వీడియో తీసుకుంటావా...? తీసుకో... అని చెప్పడం జరిగింది.

ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత ప్రయాణ పథకం లక్ష్యానికి భంగం కలిగించేలా ఇలాంటి చర్యలు ఉంటే వాటిపై రవాణా శాఖ




అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని ఆ మహిళ డిమాండ్ చేశారు. టార్గెట్ల పేరుతో తప్పుడు టికెట్లు జారీ చేస్తున్నట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై ఆర్టీసీ సంబంధి అధికారులు స్పందించి వాస్తవాలు వెలికితీసి, ప్రయాణికుల్లో అపోహలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు..

# మరిపెడ మండలంలో ఘనంగా
## పల్స్ పోలియో కార్యక్రమం: 96 శాతం లక్ష్యం పూర్తి

నమస్తే భారత్ :-మరిపెడ, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ బృహత్తర కార్యక్రమంలో, మండలంలోని అన్ని గ్రామాలు మరియు మున్సిపల్ వార్డులలో కలిపి మొత్తం 96 శాతం పోలియో చుక్కల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభం:మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ ఛైర్పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి పోలియో చుక్కల పంపిణీని అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని గ్రామాలలో స్థానిక సర్పంచ్లు, వార్డు మెంబర్లు చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విజయవంతం చేశారు. ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలన:ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని తొర్రూర్ డిప్యూటీ డి యం డహోం డాక్టర్ సుధీర్ రెడ్డి క్షేత్రస్థాయిలో సందర్శించి, పర్యవేక్షించారు. వ్యాక్సినేషన్ కేంద్రాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమం సాగిన తీరు మరియు సాధించిన ప్రగతిపై ఆయన పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వైద్య



సిబ్బంది:ఈ వైద్య శిబిరాలలో మరిపెడ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పూజిత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్లు సేవలందించారు. వీరితో పాటు పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, లలిత కుమారి, మాధవి, వెంకన్నలు పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో స్టాఫ్ నర్స్ పద్మ, పల్లె దవాఖానా సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, చాచీవీలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లక్ష్యం వంద శాతం పూర్తి కావడానికి మిగిలిన పిల్లల వివరాలను సేకరిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

# చిన్నారిని హాసిని ఆశీర్వదించిన పట్టు వస్త్రాలు
## బహుకరించి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్



నమస్తే భారత్ :-కేసముద్రం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువనాయకుడు ఎసల్ల రాజు- సావిత్రి దంపతుల కుమార్తె కుమారి హాసిని పరిపుష్పలంకరణ ఒడినింపుట వేడుక ఆదివారం రాజు నివాసంలో బంధుమిత్రులు, స్థానిక గ్రామస్థులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు ముఖ్య అతిథిగా హాజరైహాసినికి హాసినితో పాటు రాజు కుటుంబానికి పట్టు వస్త్రాలు బహుకరించి ,సరస్వతి కటాక్షం తో హాసిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యంతో సుఖసంతోషాల మధ్య ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు . ఇలాంటి ఆచారాలను భావితరాలకు అందించడం ప్రతి కుటుంబ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ తో ఉప్పరపల్లి వార్డ్ సభ్యులు జనగల అనిల్, జీజుల సందీప్, బండారు గోపి, పలుస వెంకన్న, తండ సంపత్, మంద ప్రవీణ్,మిత్రులు చాగంటి రాములు, పలుస ఉపేందర్, బోనగిరి రమేష్, బోనగిరి దేవేందర్, సకినాల మల్లేష్, చాగంటి శ్రీనివాస్, నరేష్, రంజిత్, ప్రవీణ్, మోహన్, రాకేష్ తదితరులు పాల్గొని హాసినికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విచ్చేసిన అతిథులకు నిర్వాహకులు సాదర స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుక ఆహ్వానితులను ఆకట్టుకుని పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# సంపాదకీయం

## భారత్ లో పెరుగుతున్న ఆటమ్నల్ రొమాన్స్..!

ఒకప్పుడు అరవై ఏళ్లు వచ్చాయంటే... ఆధ్యాత్మిక చింతన, మనవలు, మనవరాళ్లతో కాలక్షేపం, విశ్రాంతి జీవితం మాత్రమే గుర్తుకు వచ్చేది. కానీ ఆధునిక భారత వృద్ధతరం మాత్రం నాకొక గాల్ ఫ్రెండ్ కావాలిరా అంటూ పాడుకుంటున్నారు. యూత్‌తో పోటీ పడి మరీ డేటింగ్ యాప్‌ల్లో ఖాతాలు తెరుస్తున్నారు. ప్రేమ, తోడు కోసం సెకండ్ ఇన్నింగ్స్ కోసం అడుగులువేస్తున్నారు. విదేశాల్లో సాధారణమైన ఆటమ్నల్ రొమాన్స్ అంటే మలి వయసు ప్రేమ ఇప్పుడు భారత్‌లో కూడా చాలా వేగంగా విస్తరిస్తోంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా సింగిల్ మిక్సర్స్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ వారు రిటైర్‌మెంట్ ప్లాన్లు, ఆరోగ్య విశేషాలు చర్చించుకుంటూనే తమకు నచ్చిన తోడును ఎంచుకుంటున్నారు. భారత్‌లో సగటు ఆయుర్ధాయం 50 నుంచి 71 ఏళ్లకు పెరిగింది. అంటే రిటైర్‌మెంట్ తర్వాత కూడా సుమారు రెండు దశాబ్దాల జీవితం మిగిలే ఉంటోంది. పిల్లలు విదేశాల్లో లేదా ఇతర నగరాల్లో స్థిరపడటం వల్ల సుమారు 15 శాతం మంది వృద్ధులు నగరాల్లో ఒంటరిగా ఉంటున్నారు. ముఖ్యంగా కోవిడ్ తర్వాత ఒంటరిగా ఉండటం మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన పెరిగింది. కేవలం శారీరక ఆకర్షణ కంటే, మనసు విప్పి మాట్లాడే ఒక తోడు ఉండాలనే కోరిక వారిని ఈ దిశగా నడిపిస్తోంది. "మేం కూడా సంతోషంగా ఉండటానికి అర్హులమే" అనే భావన ఇప్పుడు బలపడుతోంది. ప్రముఖ నటుడు ఆశిష్ విద్యార్థి 57 ఏళ్ల వయసులో రూపాలి బరువానువివాహం చేసుకున్నారు. జీవితంలో ఏ దశలోనైనా తోడు అవసరమని,సంతోషంగా ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వారిద్దరూ కలిసి ఫిఫ్టీ ప్లస్ జిందగీ అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా తమ ప్రయాణాన్ని పంచుకుంటున్నారు. బాలీవుడ్ నటి సుహాసిని ములే 60 ఏళ్ల వయసులో వివాహం చేసుకున్నారు. ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయిన ఒక శాస్త్రవేత్తను పెళ్లి చేసుకున్నారు. సమాజం ఒత్తిడి వల్ల కాకుండా, తనకు తోడు కావాలని అనిపించినప్పుడు మాత్రమే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలబ్రిటీలే కాకుండా సామాన్యులు కూడా ఈ బాటలో ఉన్నారు. కేరళకు చెందిన గోకుల్ శ్రీధర్ అనే వ్యక్తి తన తల్లి పడుతున్న కష్టాలు చూసి పునర్వివాహం చేశాడు. ఇది 2013లో సంచలనంగా మారింది. కునాల్ అశోక అనే ఇద్దరు బాల్య స్నేహితులు సుమారు 35 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. అప్పటికే వారి భాగస్వాములను కోల్పోయారు. చివరకు 2023లో వాళ్ల 60వ ఏట వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. టెక్నాలజీ కేవలం యువతకే కాదు, వృద్ధులకు కూడా వరంగా మారింది. నేడు భారతీయ వృద్ధులు ఉపయోగిస్తున్న టాప్ యాప్‌లు ఒకసారి పరిశీలిస్తే ఆసక్తికరంగా ఉంటుంది. 50 ప్లస్ క్లబ్‌ను కేవలం వీళ్ల కోసమే రూపొందించారు. ట్రూలీ మాడ్లీ ఏ యాప్ కూడా 50 ప్లస్ వాళ్లకు క్రియేట్ చేశారు. ఇందులో సబ్‌స్క్రిప్షన్‌లు కోవిడ్ తర్వాత భారీగా పెరిగింది. క్వాక్‌క్వాక్ అండ్ బాంబుల్ అనే యాప్ ప్రాంతీయ భాషల్లో సపోర్ట్ చేస్తుంది. అందుకే ఇందులో ఉండే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అయితే డేటింగ్ యాప్‌లలో పురుషులు ఎక్కువగా యూజ్ చేస్తున్నారు. మహిళలు నేరుగా మిక్చర్స్, సిర్ఫ్ కాఫీ వంటి వెరిఫైడ్ సర్వీస్‌లను ఇష్టపడుతున్నారువాడేంటో అప్పుడే బట్టతల వచ్చేసింది. ఇంత తొందరగా ముసలాడు అయిపోయాడు" అని కామెంట్స్ చేస్తుంటారు. కొందరైతే మరీ దారుణంగా బాడీషేమింగ్ చేస్తారు. రియాల్టీ ఏంటంటే ప్రతి ఒక్కరూ లైఫ్‌లో ముసలోళ్లు అవుతారు. కానీ...అందరికీ ఈ వృద్ధాప్యం రెండు సార్లు వస్తుందట. ఇటీవల జరిగిన ఓ రీసెర్చ్‌లోఇదే విషయం వెల్లడైంది. సాధారణంగా రిటైర్ అయ్యే ఏజ్ వస్తే అప్పుడు ముసలితనం వచ్చేసినట్టు భావిస్తుంటాం. కానీ...అంత కన్నా ముందు నుంచే మన శరీరంలోని కణాల్లో శక్తి తగ్గిపోతుంది. 25-75 ఏళ్ల మధ్యలో ఉన్న వాళ్ల శరీరాల్లోని కణాల పని తీరుని ట్రాక్ చేశారు. ఆ క్రమంలోనే చాలా మందిలో 44ఏళ్ల నుంచే కణాల్లో వృద్ధాప్య ఛాయలు కనిపించడంమొదలైంది. 60ఏళ్లకు పూర్తి స్థాయిలో వృద్ధాప్యం వచ్చేసిందని గుర్తించారు. అంటే దాదాపు రెండు సార్లు ముసలితనం వచ్చేసినట్టే లెక్క. ఇలా శరీరంలోని కణాల్లో శక్తి మెల్లగా తగ్గిపోవడాన్నిలైనర్ ఏజింగ్ గా చెబుతున్నారు పరిశోధకులు. సాధారణంగా 40 ఏళ్లు వచ్చాక మహిళల్లో మెనోపాజ్ ఆగిపోతుంది. అప్పటి నుంచే వాళ్లకు వృద్ధాప్యం వచ్చినట్టు పరిగణిస్తారు. అయితే...పురుషుల్లోనూ 40 ఏళ్లు దాటాక ఇదే పరిస్థితి వస్తున్నట్టు ఈ పరిశోధన వెల్లడించింది. 44 ఏళ్లకు ఎప్పుడైతే వృద్ధాప్యం మొదలవుతుందో అప్పటి నుంచి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని ఈ రీసెర్చ్ స్పష్టం చేసింది. మద్యం సేవించే వాళ్లకు ఈ ముప్పు మరింత ఎక్కువ. ఇదేవయసులో మిగతా వ్యాధులు వచ్చేందుకూ ఆస్కారముంటుంది. 40-59 మధ్య వయసున్న వాళ్లలో 40% మందికి హార్ట్ అటాక్‌లు వచ్చే అవకాశముంద ని వివరించిం ది. 60 ఏళ్లు దాటాక ఈ రిస్క్ 75% వరకూ పెరుగుతుందని తేల్చి చెప్పింది. సరిగ్గా ఇదే వయసులో పార్కిన్సన్, అల్జీమర్స్ లాంటి వ్యాధులూ అటాక్ చేసే ప్రమాదముంది. 40 ఏళ్లు దాటగానే కొందరిలో చర్మం ముడతలుబడిపో తుంది. అదే వృద్ధాప్యానికి సంకేతం. ఈ వయసులోనే మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి. గాయాలైతే అవి మానడానికీ చాలా సమయంపడుతుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించిన వివ రాలప్రకారం..అంతర్జాతీయంగా 40 ఏళ్లకే వృద్ధాప్యం వస్తున్న దాఖలాలు పెరుగుతున్నాయి. పైగా ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్యపెరుగుతోంది. 2019లో 60 ఏళ్లకు వృద్ధాప్యం వచ్చిన వాళ్ల సంఖ్య 100 కోట్లుగా ఉండగా 2030 నాటికి ఇది 140 కోట్లకి, 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

# వి బి జి రామ్ జి పథకాన్ని వెంటనే రద్దు చేయాలి

## జులై 1న గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు నిరసనలు

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య



నమస్తే భారత్ :-మరిపెడ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజీ రాంజీ పథకాన్ని వెంటనే రద్దుచేసి 2006 లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు మరిపెడ మండల కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజా సంఘాల విస్తృత స్థాయి సమావేశం కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుపరిచి దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజు గార్ అజవిక మిషన్ గ్రామీణ్ అనే పథకాన్ని తీసుకువచ్చి ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు బిజెపి ప్రభుత్వం చేపట్టిందని వీరయ్య మండిపడ్డారు వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ జులై 1న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న సంఘం జిల్లా నాయకులు గుండ గాని మధుసూదన్ సిఐటియు మండల నాయకులు కొండ ఉప్పలయ్య మహిళా సంఘం మండల నాయకురాలు పుల్లూరు పద్మ సంగం మండల నాయకులు తూము విజయ్ నలబోలు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దుబ్బాక లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



నమస్తే భారత్ :-మరిపెడ డోర్నకల్ నియోజకవర్గం, చిన్నగూడూర్ మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ దుబ్బాక లక్ష్మారెడ్డి ఇటీవల మరణించగా, ఆదివారం మరిపెడ బంగ్లాలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వారి దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దుబ్బాక లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రామసహాయం సత్యనారాయణ రెడ్డి, కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి, నరేష్ రెడ్డి, వల్లూరి చెన్నారెడ్డి, బొడ శ్రీను నాయక్, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ కాసాని హరీష్ యాదవ్





నమస్తే భారత్ :-పెద్దవంగర :

గ్రామంలో రైతులకు మరియు పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, మన సర్పంచ్ శ్రీ కాసాని హరీష్ యాదవ్ రెండు గొప్ప సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం మన గ్రామంలోని పశువులకు (ఆవులకు, ఎడ్లకు) సోకుతున్న ముద్ద చర్మ వాపు వ్యాధి (లాసడ్ ) నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే, చిన్నారుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, పశువైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు రైతులు పాల్గొని వీటిని విజయవంతం చేశారు. మన ఊరి పశుసంపద రక్షణపై, ప్రజల ఆరోగ్యంపై ఇంతటి శ్రద్ధ చూపిస్తూ. నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ కి మరియు ఇందుకు సహకరించిన సిబ్బంది అందరికీ ప్రత్యేక అభినందనలు! ఇలాగే మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్



ఖానాపురం జూన్ 28 ( నమస్తే భారత్ ) : ఖానాపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ,వైద్యాధికారి జ్యోతి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని చూడడం కోసం 0-05 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

రెండు చుక్కలతో చిన్నారుల చక్కని జీవితాన్ని అందించవచ్చునన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించే బాధ్యతలను చూసుకోవాలన్నారు. ఇందులో మిస్సయిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయించే బాధ్యత వైద్యాధికారులు తీసుకోవాలని కోరారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఖానాపురం మండలంలో 0-5సంవత్సరాల లోపు పిల్లలు మొత్తం 2195కు గాను 2115 పిల్లల కి పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల సర్పంచ్ లు హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ఏఎన్ఎంలు , అంగన్ వాడీ టీచర్లు ,గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశం నుంచి పారిపోవడానికి..

# పదేండ్లుగా ప్రణాళిక!

## ఎట్టకేలకు ఉత్తర కొరియా నుంచి తప్పించుకున్న ఓ కుటుంబం



సియోల్: ఉత్తర కొరియా.. ఈ పేరు వింటేనే ఒక నియంత.. కఠిన నిబంధనలు, ఆంక్షలు.. అగ్రరాజ్యం అమెరికాను సైతం భయపెట్టేలా అప్పుడప్పుడు క్షిపణి ప్రయోగాలు మనకు గుర్తుకు వస్తుంటాయి. ఎన్నో కఠిన ఆంక్షలు ఉన్న ఆ దేశం నుంచి ఒక కుటుంబం విజయవంతంగా తప్పించుకున్న వైనాన్ని సీఎన్ఎన్ వెల్లడించింది. అయితే ఇది రాత్రికి రాత్రేమీ జరిగిపోలేదు. దాని కోసం ఆ కుటుంబం 10 ఏండ్ల పాటు వేసిన ప్రణాళికలు, దానిని అమలు చేసేందుకు పన్నిన పథకాలు ఏ హాలీవుడ్ సినిమాకు తీసిపోని విధంగా ఉన్నాయి. కిమ్ఇల్ హ్యోక్ అనే వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేని ఉత్తర కొరియా నుంచి తన కుటుంబంతో సహా పారిపోవాలని అనుకున్నాడు. దాని కోసం 10 ఏండ్లుగా ప్రణాళికలు వేస్తూ దశలవారీగా అమలు చేయడం ప్రారంభించాడు. సాధారణంగా దేశం నుంచి పారిపోయే వారు నదిని దాటి చైనాలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తుంటారు. ఇది అత్యంత సాధారణ మార్గం. కానీ చైనాలో దొరికితే తిరిగి ఉత్తర కొరియాకు పంపే ప్రమాదం కూడా ఉంది. కానీ కొందరు కొరియన్ డీమిలిటరైజ్డ్ జోన్ (డీఎంజడ్) ద్వారా దక్షిణ కొరియా వెళ్లడానికి ప్రయత్నిస్తారు. సైన్యం, మైన్స్, గన్స్‌తో ఉండే ఇది చాలా ప్రమాదకరం. కిమ్ఇల్ హ్యోక్ ఈ మార్గాన్నే ఎంచుకున్నాడు. 2023 మేలో వారు అత్యవసరంగా దేశం నుంచి తప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రకృతి కూడా సహకరించిందన్నట్టుగా, ఆ రోజు రాత్రి భారీ వర్షం కురవడం ప్రారంభించింది. దీంతో వారు ఆ వానలోనే ఒక చేపల పడవలో ప్రయాణం ప్రారంభించారు. ఒక గార్డుకు లంచం ఇచ్చి ఎల్లో సీలో చేపల వేటకు అనుమతి పొందారు. కిమ్ భార్య, అతని తల్లి, అతని వదిన, హ్యోక్ అత్త పడవలో గోనెసంచుల అడుగున కదలకుండా పడుకున్నారు. తర్వాత ఆ పడవ తీరం నుంచి దూరంగా వెళ్లిపోయింది. ఆ సమయంలో తమ గుండె పడవ ఇంజన్ కన్నా గట్టిగా కొట్టుకుందని కిమ్ తర్వాత పేర్కొన్నారు. సుమారు రెండు గంటల తర్వాత సముద్ర సరిహద్దు జలాల వద్దకు చేరుకున్నారు. అక్కడ కనుక ఉత్తర కొరియా పెట్రోలింగ్ సిబ్బందికి దొరికారో వారిని చంపడమో, జీవితాంతం జైలులో వేయడమో చేసేవారు. అయితే అదృష్టం వారివైపు ఉంది. మెల్లిగా వారి పడవ ఉత్తర పరిమితి రేఖను దాటింది. తర్వాత వారు దక్షిణ కొరియాలోని యెన్‌ప్యోంగ్ ద్వీపానికి చేరుకున్నారు. దక్షిణ కొరియా నావికా సిబ్బంది వారిని తొలుత అదుపులోకి తీసుకున్నారు. తర్వాత ఉత్తర కొరియా నుంచి వచ్చినట్టు నిర్ధారించుకుని ఆశ్రయం కల్పించారు.

# పోలియో చుక్కలు సెంటరను ప్రారంభించిన అజ్మీర తండా సర్పంచ్ రవి.



నమస్తే భారత్ :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ లోని రంగాపురం సబ్ సెంటర్ నందు పోలియో చుక్కలు ప్రారంభించిన సర్పంచ్ అజ్మీర రవి. ఈయొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ అజ్మీర రవి మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వయసులో ఉన్న పిల్లలందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని, పోలియో చుక్కలు వేయించుకోవడం వలన ఆ వయసులో వచ్చేటువంటి శారీరక వైకల్యాలు రాకుండా ఉంటాయని, ఎవరైనా చిన్న పిల్లలు ప్రయాణంలో ఉన్నట్లయితే సంబంధిత బస్ స్టేషన్ లో రైల్వే స్టేషన్ లో గాని పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయని, కావున ప్రతి ఒక్కరు పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ విధిగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర రవితో పాటు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు అంగన్వాడీ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆటో డెబిట్ చేయాలంటే 24 గంటల ముందే సమాచారం

ముంబై, : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) బ్యాంకింగ్ కస్టమర్ల కోసం మరికొన్ని కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఇక నుంచి బ్యాంకులు ఎలా పడితే అలా మీ అకౌంట్ నుంచి మనీ ఆటోడెబిట్ చేసుకోవడానికి వీల్లేదు. కస్టమర్ల భద్రత కోసం ఆర్బీఐ కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఇక నుంచి ఆటో డెబిట్ చేయాలంటే కస్టమర్‌కు తప్పనిసరిగా 24 గంటల ముందు ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఎంత కట్ చేస్తు?న్నారు..? దానికి గల కారణాన్ని తెలపాల్సి ఉంటుంది. ఓటీటీ సబ్‌స్క్రిప్షన్, ఇన్సూరెన్స్ ప్రీమియం, కారు లోన్ ఈఎంఐ, హోమ్ లోన్ వంటి వాటన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. బ్యాంకు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా ఆటో డెబిట్ చేసుకుంటే కస్టమర్లు ఫిర్యాదు చేయవచ్చు. ఆటో డెబిట్ చేసుకోవాలనుకుంటే 24 గంటల ముందు బ్యాంకులు మీకు నోటిఫికేషన్ పంపుతాయి. దీని వల్ల ఈఎంఐకు అవసరమైన డబ్బులను మీరు అకౌంట్లో ఉంచుకుంటారు. దీని వల్ల మీరు లేట్ ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇక ఒకవేళ ఆటో డెబిట్ తప్పు అని భావిస్తే మీరు బ్యాంక్ పంపించే నోటిఫికేషన్ ద్వారా రద్దు చేసుకోవచ్చు. బ్యాంకులు ఇక నుంచి ఇష్టానుసారం కస్టమర్‌కు ముందుగానే సమాచారం ఇవ్వకుండా డబ్బులు ఆటో డెబిట్ చేసుకోకూడదు. ముందుగా మీ అనుమతి, మీకు సమాచారం ఇచ్చాకే ఆటో డెబిట్ చేసుకోవాలి. ముందుగానే వచ్చే మెస్సేజ్ ద్వారా వివరాలు ఏదైనా తప్పు ఉంటే బ్యాంకును సంప్రదించవచ్చు. అమౌంట్ తప్పుగా ఉంటే సవరించుకోవచ్చుఒకవేళ 24 గంటల ముందే బ్యాంకులు మీకు ఆటో డెబిట్‌కు సంబంధించి సమాచారం ఇవ్వకపోతే ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయువచ్చు. ఇక వినియోగదారుడి సమ్మతి లేకుండా ఒక్క రూపాయి కూడా బదిలీ చేసుకునే హక్కు బ్యాంకులకు లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. దీనికి సంబంధించి బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అన్ని బ్యాంకులు దీనిని తప్పనిసరిగా పాటించాలని ఆర్బీఐ కొత్త నిబంధనల్లో పేర్కొంది. చాలామంది ఈఎంఐల గురించి మర్చిపోతారు. దీని వల్ల ఈఎంఐ సమాయానికి అకౌంట్‌లో డబ్బులు లేకపోతే బ్యాంకులు బౌన్స్ ఛార్జీలు విధిస్తూ ఉంటాయి. ఇక నుంచి అలాంటి ఛార్జీలు మీకు ఉండవు. బ్యాంకులు ముందే సమాచారం ఇవ్వడం వల్ల మీ అకౌంట్లలో ఆ టైమ్‌కి డబ్బులు ఉంచుకుంటారు. బౌన్స్ ఛార్జీలను బ్యాంకులు భారీగా వసూలు చేస్తున్నాయి. దీనికి ఇప్పటినుంచి చెక్ పడనుందని చెప్పవచ్చు.

# అధికారుల నిర్లక్ష్యం

## -నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్ఫర్మర్ నిర్మాణం--

## ప్రమాదకర పరిస్థితిలో కరెంట్ వైర్లు -కరెంట్ షాక్ తో కారుకొండ రాజు ఆవు మృతి

నమస్తే భారత్ షాద్ నగర్ జూన్28:రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం హజిపల్లి గ్రామ శివారులో ఉన్న సొంత పొలం సమీపంలో నా ఆవు కరెంట్ షాక్ తో చనిపోయింది.. ట్రాన్స్ఫర్ తాకి మృతి చెందింది.. కరెంట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆవు కరెంట్ షాక్ కు కారణంగా మారింది.. ప్రమాద కారణంగా గద్దె నిర్మాణం చేపట్టడం చేత 3 ఏళ్ల ఆవుకు వైర్లు తగిలి క్షణలోనే విలవిలలాడుతూ చనిపోయింది..నాకు న్యాయం చేయగలరని కోరుతున్నాను.. కారుకొండ రాజు హజిపల్లి.



# పిఠాపురం ఎపిసోడ్ లో కొత్త ట్విస్టులు



## రంగంలోకి దొరబాబు..

కాకినాడ, : ఏపీలో కూటమిలో భాగంగా పవన్ కల్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన నేతగా పేరు తెచ్చుకున్న ఆయన..అప్పుడప్పుడు న్యూస్ ఇంట్రెస్టింగ్ సీన్స్‌కు తెరలేపుతున్నారట. జనసేనాని కోసం టికెట్ వదులుకోవడం వల్ల ఆయనకు ఓ రేంజ్‌లో ఎలివేషన్ వచ్చినా..ఆ తర్వాత పొలిటికల్ మైలేజ్ మాత్రం జీరో అన్నట్లు అయిపోందట. ఎమ్మెల్సీ అని..నామినేటెడ్ పోస్ట్ అని.. ఇలా ఎన్నో లీక్స్ వచ్చినా..ఇప్పటివరకు ఆయనకు ఏ పదవి దక్కలేదు. దీంతో అప్పుడప్పుడు ఆయనలోని అసంతృప్తిని క్యామియో రోల్‌లో చూపిస్తున్నారట.నిజానికి వర్మకు ఎలాంటి ప్రోటోకాల్ లేదు. పిఠాపురంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటున్నారు. అక్కడే ఏదో ఒక టాపిక్‌ను ఎత్తుకుని..ఇదేం పద్ధతి అంటూ అధికారులపై ఫైర్ అవుతున్నారు. ఇప్పటికే ఓసారి ఫ్లెక్సీలో చంద్రబాబు ఫోటోను చిన్నగా వేశారని అధికారులపై ఆయన సీరియస్ అవడం పొలిటికల్ హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి పిఠాపురం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఫ్లెక్సీలో సీఎం ఫోటో లేదంటూ రాద్ధాంతం చేశారు.అయితే ఇప్పటికి రెండుసార్లు సీఎం చంద్రబాబు ఫోటో కోసమే వర్మ గళం వినిపిస్తున్నట్లు పైకి ప్రచారం జరుగుతున్నా ఆయన మాటల వెనుక మర్మమేంటన్నది ఎవరికి అంతుచిక్కట్లేదట. సీటు త్యాగం చేసినా..తనకు ఏ పదవి రాలేదనే ఫ్రస్ట్రేషన్‌లో ఉన్న వర్మ..తన అసంతృప్తిని మరో రూపంలో బయటపెడుతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కక్కలేక మింగలేక అన్నట్లుగా తన ఆవేదనను నిరసనగా మార్చేస్తున్నారన్న టాక్ నడుస్తోంది.ఇక వర్మ బాధ ఒకటి అయితే..జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కథ మరోలా ఉందట. 2004లోనే ఆయన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే. ఆ తర్వాత 2019లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పట్లో జగన్ దగ్గర ఆయన మాట బాగా చెల్లుబాటయ్యేదన్న టాక్ ఉంది. ఆ తర్వాత 2019లో వంగా గీతకు వైసీపీకి టికెట్ ఇవ్వగా.. ఆమె గెలుపు కోసం పనిచేసినా విజయం దక్కలేదు. 2024 ఆగస్ట్‌లో పెండెం దొరబాబు జనసేనలో చేరిపోయారు. ఆయన కూడా టూ టైమ్స్ ఎమ్మెల్యే, పైగా సీనియర్ లీడర్..ఈ నేపథ్యంలో తనకు కూడా ఏ పదవి లేకపోవడం ఆయన మదిని తొలిచేస్తుందట. అందుకే వర్మకేనా ఎలివేషన్..పిఠాపురంలో తాను కూడా ఉన్నానంటూ ఇది దొరబాబు సవాల్ అంటూ రెచ్చిపోతున్నారట. ఈ క్రమంలోనే ఏకంగా వర్మను టార్గెట్ చేసి పవన్ మదిలో చోటు కోసం ఆరాట పడుతున్నారటదొరబాబు పిఠాపురంలో వైసీపీ కోవర్టు అని వర్మ అంటుంటే..వర్మ చీకటి బాగోతాలు అంటూ దొరబాబు రచ్చకు తెరలేపారట. అయితే ఈ ఇద్దరిది సీరియస్ ఫైట్ కాదని..ఏదో ఒక బెర్త్ కోసమే రచ్చ చేస్తున్నారని పిఠాపురం పబ్లిక్‌లో చర్చ జరుగుతోందట. వర్మ త్యాగానికి ఏదో ఒక పదవి దక్కితే బాగుండనే చర్చ అందరిలో ఉన్నా..దొరబాబు ఎపిసోడ్‌పై జనంలో డిఫరెంట్ ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయట.రాజకీయ నాయకులు ఏదీ డైరెక్ట్ గా చెప్పరు. తన మీద ఒక్క అవినీతి అక్రమాల ఆరోపణలు రుజువు చేసినా రాజకీయ సన్యాసం స్వీకరిస్తాను అని దొరబాబు మీడియా ఎదుట సవాల్ చేశారు. తన మీద ఆరోపణలు చేసిన వారు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. పిఠాపురంలో ఒక్క విషయంలో కూడా తాను అవినీతి చేయలేందని ఆయన అన్నారు. తనది మచ్చ లేని జీవితం అన్నారు. తాను నిజానికి రాజకీయాల నుంచి తప్పుకోవాలనే అనుకున్నానని అయితే పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో జనసేనలో చేరాను అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనను మంచి మెజారిటీతో గెలిపిస్తామని ఆయన చెప్పారు. అంతే కాదు వర్మ అండ్ కో చేస్తున్న ఆరోపణల మీద తాను పూర్తి వివరణ ఇస్తాను అని అదే విధంగా వారి విషయంలో కూడా పూర్తి గుట్టు విప్పుతాను అని స్పష్టం చేశారు. అయితే ఒకే పార్టీలో ఉంటూ ఒకరి గుట్టు మరొకరు విప్పుకుంటామని చెప్పడంతో కూటమిలో అలజడి రేగుతోంది. వర్మ అయితే దొరబాబు స్కాములను బయట పెడతామని అంటున్నారు. ఆయనకు జనసేనతో సంబంధం లేదని కేవలం తాను చేసిన అవినీతిని కప్పుపుచ్చుకోవడానికే ఆ పార్టీలో చేరారు అని వర్మ విమర్శించారు. అదే విధంగా వర్మ గుట్టు తన దగ్గర ఉందని దొరబాబు అంటున్నారు. ఇలా ఇద్దరూ మీడియాకు ఎక్కడంతో పార్టీ పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఈ విధంగా కీలక నేతలు మాజీ ఎమ్మెల్యేలు వీధిన పడితే పోయేది కూటమి పరువే అని అంటున్నారు.పొలిటికల్ లీడర్ల మాటల వెనుక మర్మం వేరులే అన్న ఒపీనియన్ ఉండనే ఉంది. ఇప్పుడు ఈ ఇద్దరి నేతల విమర్శలు, ప్రతి విమర్శల వెనుక పకడ్బందీ స్కెచ్ ఉందట. బాబు మదిలో చోటును పదిలం చేసుకునే ప్రయత్నంలో వర్మ..జనసేనాని మెప్పుకోసం దొరబాబు..రాజకీయాన్ని రక్తి కట్టిస్తున్నారట. ఇలా ఆ ఇద్దరి అసంతృప్తికి, ఆవేదనకు కారణం వేరైనా..కంటెంట్ మాత్రం బాగుందన్న డిస్కషన్ నడుస్తోంది.

## రాజమండ్రి కోర్టు వద్ద ఉత్కంఠ

### ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్ట్

### కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్‌కు తరలింపు

రాజమండ్రి: డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును రాజమహేంద్రవరం కోర్టు ప్రాంగణంలో పోలీసులు అరెస్టు చేశారు. ఆయనను అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసు మొదటి నుంచీ వివాదాస్పదంగానే కొనసాగుతోంది. తాజాగా బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణకు అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ కోర్టుకు హాజరయ్యారు. ముఖ్యంగా కోర్టు నుంచి బయటకు వచ్చిన వెంటనే పోలీసులు అనంతబాబును అదుపులోకి తీసుకోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఇప్పటికే అనంతబాబు బెయిల్‌పై ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఇటీవల ఆయన సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపణలు రావడంతో కోర్టులో బెయిల్ రద్దు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆయనను అరెస్ట్ చేసే సమయంలో కోర్టు సముదాయం చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అరెస్టు అనంతరం అనంతబాబును కాకినాడలోని సర్పవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఆయనపై తదుపరి విచారణ కొనసాగనుంది. ఈరోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో అనంతబాబును స్టేషన్‌కు తీసుకెళ్లనున్నారు. అక్కడ ఆయనను విచారించి తదుపరి న్యాయ ప్రక్రియలు చేపట్టనున్నారు. ఈ కేసులో సాక్షులు భయపడేలా చేయడం లేదా కేసు నుంచి వెనక్కు తగ్గించేలా ఒత్తిడి తేవడం వంటి చర్యలు న్యాయపరంగా తీవ్రంగా ఉన్నాయి. అందుకే ఈ ఆరోపణలు నిజమని తేలితే, అనంతబాబుపై కేసు మరింత బలపడే అవకాశం ఉంది. ప్రస్తుతం అనంతబాబు అరెస్టుతో కేసు మరో మలుపు తిరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. బెయిల్ రద్దు పిటిషన్‌పై కోర్టు తీసుకునే నిర్ణయం, సాక్షుల వాంగ్మూలాలు, పోలీసుల దర్యాప్తు కలిసి ఈ కేసు తుది తీర్పును నిర్ణయించనున్నాయి. ఈ కేసు ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయో, కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే విషయం ఉత్కంఠగా మారింది.

# నియోజకవర్గానికి 22 ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ఇది నియోజక వర్గ రైతాంగానికి ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరుపై అయన హర్షం వ్యక్తం చేస్తూ..గత ప్రభుత్వాల హయాంలో మండలానికి కేవలం ఒకటి, రెండు కేంద్రాలు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రత్యేక కృషితో ఈసారి ఏకంగా 22 కేంద్రాలను మంజూరు చేయించడం జరిగిందని, సుజాతనగర్ మండలానికి 4 కేంద్రాలు, చుంచుపల్లి మండలానికి 4 కేంద్రాలు, లక్ష్మీదేవిపల్లి మండలానికి 5 కేంద్రాలు, పాల్వంచ మండలానికి 9 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, పంటను సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లే అవసరం లేకుండా గ్రామాల సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధర నేరుగా వారి ఖాతాల్లోనే జమ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలు రావడం వల్ల ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, ఎక్కడా జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల మేలుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు, సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

# దేవినేని ఉమాకు పదవి ఫిక్స్...



విజయవాడ, : తెలుగుదేశంకూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. కానీ పార్టీ కోసం పనిచేసి, సీట్లు త్యాగం చేసిన నేతలకు మాత్రం ఇంతవరకు న్యాయం జరగలేదు. అటువంటివారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. తన విషయంలో నాయకత్వం సరైన రీతిలో వ్యవహరించడం లేదని ఆయన తన అనుచరుల వద్ద బాధపడుతున్నారు. ఈ విషయంలో ఒకరిద్దరు నేతలు కలుగజేసుకొని నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో స్వయంగా సీఎం చంద్రబా బు రంగంలోకి దిగి దేవినేని ఉమామహేశ్వరరావు ను పిలిపించు కున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ సభ్యుల ఎంపిక సమయంలో తన పేరు వినిపిస్తుందని.. తరువాత పట్టించుకునే వారు కరువవుతున్నారని.. పార్టీ కోసం త్యాగం చేస్తే తనకు కనీస గుర్తింపు లేకుండా పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే చంద్రబాబు దేవినేని ఉమామహేశ్వరావుకు గట్టి హామీ ఇచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ నడుస్తోంది.దేవినేని ఉమామహేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్. చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు కూడా. అటువంటి నాయకుడు వారు చెప్పడంతో టికెట్ త్యాగం చేశారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ వదులుకున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన మరుక్షణం కీలక పదవి ఇస్తామన్న హామీ రెండేళ్లు అవుతున్న కార్యరూపం దాల్చడం లేదు. అయితే తప్పకుండా తనకు న్యాయం చేస్తారని ఎప్పటికప్పుడు సముదాయించుకుంటూ వస్తున్నారు దేవినేని ఉమామహేశ్వరరావు. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తారు. అందులో టిడిపికి చెందిన ఒక్క పదవిని పాత నేతకు కొనసాగిస్తారు. ఉన్న ఒక్క పదవి కోసం చాలా పోటీ ఉంది. రకరకాల పేర్లు వినిపిస్తున్న తరుణంలో దేవినేని ఉమామహేశ్వరరావు తన బాధను సీనియర్ల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వారిచ్చిన సమాచారంతో చంద్రబాబు దేవినేని ఉమా తో ప్రత్యేకంగా భేటీ అయినట్లు సమాచారం.1998లో తన సోదరుడు దేవినేని వెంకటరమణ అకాల మృతితో టీడీపీ బరిలో దిగారు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆ ఎన్నికల్లో గెలిచిన ఆయన.. వరుసగా గెలుస్తూ వచ్చారు. తొలుతా నందిగామ నుంచి పోటీ చేసిన ఆయన నియోజకవర్గాల పునర్విభజనతో ఆ నియోజకవర్గము కనుమరుగయింది. 2014లో మైలవరం నుంచి పోటీ చేసి గెలిచిన ఉమాకు మంత్రిగా ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. ఒకవైపు మంత్రిగా ఉంటూనే తెలుగుదేశం పార్టీ వాయిస్ను బలంగా వినిపించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో మాత్రం చివరి నిమిషంలో వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కోసం టికెట్ వదులుకున్నారు. అయితే ఒక బలమైన నేత త్యాగానికి ఫలితం లేకుండా పోయిందన్న ఆవేదన దేవినేని ఉమామహేష్ లో కనిపిస్తోంది.వాస్తవానికి చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆయనకు టికెట్ దక్కలేదంటే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ వారిద్దరూ సముదాయించడంతోనే ఆ టికెట్ వదులుకున్నారు. తనకంటే జూనియర్లకు జిల్లాలో పదవులు లభిస్తే.. తాను మాత్రం రెండేళ్ల పాటు పవర్ పాలిటిక్స్ కు దూరంగా ఉండి పోవాల్సి వచ్చిందన్న ఆవేదన ఆయనలో ఉంది. అయితే చంద్రబాబు మాత్రం ఈసారి బలమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. తప్పకుండా దేవినేని ఉమామహేశ్వరరావుకు పదవి అని అనుచరులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన

### సోషల్ మీడియా ద్వారా యువత టార్గెట్

### మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం పోలీసులు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని.. సోషల్ మీడియాలో అపరిచితులతో సంబంధాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే ట్రాఫికింగ్‌ను తగ్గించవచ్చని చెప్పారు.

# స్వీయ గణన ద్వారా జనగణన వేగవంతం: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల: జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జన గణనను రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన రెండవ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని ఇందు కొరకు ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రముఖ వ్యక్తులు గణన అధికారులు యువత స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని జిల్లాస్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు గ్రామపంచాయతీలు మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు.

## ప్రజలకు తెలిసేలా..

# వాస్తవాలను ప్రచురించాలి

### జిల్లా కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్

మంచిర్యాల: మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలు ప్రచురించాలని జిల్లా కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీచైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలు న్యూస్ చానళ్లు ప్రజలకు వా స్తవాలను తెలియజేయాలని తెలిపారు. 2026-28 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252 ఆర్.టి. 103 ప్రకారం అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సరైన గుర్తింపు అర్హత లేనివారు పాత్రికేయులుగా చలామణి కావడంతో అసలైన పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిటీ సభ్యులు జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనితెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్‌లైన్ లో అందిన దరఖాస్తులనుకమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హతగల వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అ



క్రిడిటేషన్ కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి గొల్లపల్లి సిద్ధార్థ పార్వతి సురేష్ కుమార్ దేగ సత్యనారాయణ మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్ రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి అయినంపూడి నవీన్ కుమార్ గొల్లన నరేష్‌బెక్కం సదానందం మొదంపురం సంతోష్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్ జి.రవితేజ మంత్రి సునీల్ కుమార్ పాల్గొన్నారు..

# స్వయం ప్రకటిత విశ్వగురు విదేశాంగ విధానం విఫలమైంది



**న్యూఢిల్లీ :** పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ పార్టీ ఆదివారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానం, పనితీరు వల్ల దేశం భారీ మూల్యం చెల్లించుకుంటోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైందని, దీని డొల్లతనం ఇప్పుడు బయటపడిందని ఆయన ఎక్స్ వేదికగా విమర్శించారు.స్వయం ప్రకటిత 'విశ్వగురు' నాయకత్వంలో ఎంత ఆర్భాటం చేసినా వాస్తవం దాగదని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. 2025 ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడులకు కారణమైన వ్యక్తులను, పాకిస్థాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రశంసిస్తున్నారని, ఆఫ్ఘనిస్థాన్‌కు వ్యతిరేకంగా పాక్‌కు అమెరికా మద్దతు ఇస్తోందని ఆయన గుర్తుచేశారు.

అలాగే 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్‌పై టారిఫ్‌లు విధిస్తామని బెదిరించి, 2025 మే 10న ఆపరేషన్‌ను ఆపేశామని ట్రంప్ వందలసార్లు చెప్పుకున్నా ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఏకపక్షంగా ఉందని ఆరోపించారు. ఇక ఇరాన్‌పై యుద్ధం విషయంలో మోదీ ప్రభుత్వం స్పందించిన తీరు భారతీయ విలువలు, ప్రయోజనాలకు విరుద్ధమని జైరాం రమేశ్ మండిపడ్డారు. 2020 జూన్ 19న చైనాకు మోదీ క్లీన్ చిట్ ఇవ్వడం వల్లే లఢఖ్ సరిహద్దు చర్చల్లో భారత్ బలహీనపడిందని, ఇది అమరులైన జవాన్ల త్యాగాలను అవమానించడమేనని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా మోదీ విదేశాంగ విధానం దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తోందని కాంగ్రెస్ ధ్వజమెత్తింది.

# ఇరాన్‌పై యుద్ధం నాలుగు వారాలు ఉండొచ్చు



ఇరాన్‌పై సైనిక చర్యకు నాలుగు వారాలు ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. బ్రిటిష్ వార్తాపత్రిక డైలీ మెయిల్‌తో ట్రంప్ మాట్లాడుతూ "ఇరాన్ ఒక పెద్ద దేశం కాబట్టి ఇది నాలుగు వారాలు లేదా అంతకంటే తక్కువ సమయం పడుతు ంది" అని అన్నారు. ఇంతలో, అవసరమైతే తమ ప్రయోజనాలను మరియు గల్ఫ్ మిత్రదేశాల ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఇరాన్‌పై "రక్షణాత్మక చర్య" తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఫ్రాన్స్, జర్మనీ మరియు యుకె తెలిపాయి. అదే సమయంలో, గల్ఫ్ దేశాలలో ఆందోళనలు పెరుగుతున్నాయి. బహ్రెయిన్‌లోని సల్మాన్ ట్రేడింగ్ జోన్‌లో ఒక విదేశీ నౌక క్షిపణి శిథిలాలతో ఢీకొన్న తర్వాత సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక ఆసియా వ్యక్తి మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారు.ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ అమెరికా సైనిక స్థావరాలపై దాడులను తీవ్రతరం చేసిన తర్వాత మొత్తం గల్ఫ్ ప్రాంతం యుద్ధం అంచున ఉంది. ఆదివారం, ఇరాన్ దుఖ్మ్ ఓడరేవుపై దాడి చేసి, ఒమన్‌కు తన దాడులను విస్తరించింది. మలయాళీలు సహా ప్రవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అల్ జజీరా ప్రకారం, ఇరాన్ దాడిలో యుఎఇలో ముగ్గురు మరియు కువైట్, బహ్రెయిన్‌లలో ఒక్కొక్కరు మరణించారు. మధ్యప్రాచ్యంలో జరిగిన దాడిలో ముగ్గురు యుఎస్ సైనికులు మరణించారు. ఐదుగురు సైనికులు గాయపడ్డారు.

ఇంతలో, అరేబియా సముద్రంలో యుఎస్ విమాన వాహక నౌక యుఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై నాలుగు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ పేర్కొంది. భూమి మరియు సముద్రం ఇప్పుడు ఉగ్రవాద దాడి చేసేవారికి శ్మశానవాటికలుగా మారుతుందని కూడా ఆ ప్రకటన పేర్కొంది.

# ఎస్‌బిఐ యోనో యాప్ బ్లాక్ అవుతుందంటూ నకిలీ ప్రచారం!

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యోనో యాప్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఓనకిలీ సందేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే మీ యోనో యాప్ బ్లాక్ అవుతుందని ఈ మెసేజ్‌లో హెచ్చరిస్తున్నారు. అయితే, ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇదొక మోసపూరిత సందేశమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి ఓ ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇన్‌స్టాల్ చేసుకోవాలని సైబర్ నేరగాళ్లు ఈ సందేశంలో కోరుతున్నారు. దీని ద్వారా వినియోగదారుల వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఒకరకమైన ఫిషింగ్ స్కామ్ అని అధికారులు హెచ్చరిస్తున్నారు. వినియోగదారులను భయపెట్టి, వారి నుంచి సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడమే ఈ మోసంవెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తాము ఎప్పుడూ కూడా ఈ-మెయిల్స్ లేదా ఎస్ఎంఎస్‌ల ద్వారా వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు అడగమని,




అలాగే ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోమని కోరమని ఎస్బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. వినియోగదారులు ఇలాంటి మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది.


# ఒక్కరోజే రూ.25000 పెరిగిన వెండి,బంగారం ధరలకు రెక్కలు



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో బంగారం ముడిపడి ఉంది. అంతే కాదు పెట్టుబడి పెట్టే వారు సైతం బంగారం సురక్షితమైన మార్గంగా చూస్తున్నారు.పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండడం చాలా ముఖ్యం. గత కొద్ది నెలల నుంచి బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా పెరుగుతున్నాయి. ఇటీవల కాస్త తగ్గినట్లు కనిపించినా అమెరికా ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు పసిడి ధరలను అమాంతం పెంచేశాయి. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ క్షిపణులతో విరుచుకపడడం, ఊహించని విధంగా ఇరాన్ ప్రతిదాడులు చేయడం ఇప్పుడు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. దీంతో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. తులం బంగారం రేటు ఏకంగా రూ.7 వేల పైన పెరిగింది. అలాగే కిలో వెండి రేటు ఒక్కరోజే రూ.25000 మేర పెరిగింది.

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగాపెరిగాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 100 డాలర్ల పైన పెరిగింది. దీంతో ఔన్సుగోల్డ్ రేటు 5278 డాలర్ల పైకి చేరి ట్రేడవుతోంది.ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 7.59 శాతం పెరిగింది. దీంతో ఔన్సురేటు 93.72 డాలర్ల పైకి చేరుకుంది. అమెరికా-ఇరాన్ యుద్ధం,ఇజ్రాయెల్ ఎంట్రీ వంటి కారణాలు బంగారం ధరలు పెరిగేందుకు కారణమయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ మార్కెట్ పై ప్రభావం చూపించాయి. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు ఏకంగా రూ.7140 మేర పెరిగింది.

# దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ కల్లోలమే....!




అమెరికా యుద్ధోన్మాదం దలాల్ స్ట్రీట్‌ను గడగడలాడించే అవకాశాలు మెండుగా కనబడుతోన్నాయి. యూఎస్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చర్యలతో పశ్చిమ ఆసియాలో యుద్ధ జ్వాలలు ఎగిసిపడుతుండటంతో అంతర్జాతీయ మార్కెట్లలో తీవ్ర ఆందోళన మొదలయ్యింది. ఇరాన్‌పై ఇజ్రాయిల్ ముందస్తు దాడులు చేయడంతో సోమవారం దలాల్ స్ట్రీట్ భారీ నష్టాలతో ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అణు ఒప్పందంపై నెలకొన్న విభేదాల నేపథ్యంలో అమెరికా అండతో ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడటంతో వచ్చే వారం భారత మార్కెట్లు తీవ్ర ప్రతికూలతను ఎదుర్కోనున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మధ్యప్రాచ్యంలో దశాబ్దాల కాలంలో ఎప్పుడూ లేనంతగా అమెరికా తన నౌకాదళాన్ని మోహరించింది. శనివారం ఇరాన్ కూడా ప్రతిదాడికి దిగడంతో ఇజ్రాయిల్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. ఈ ఉద్రిక్తతలు ప్రపంచ దేశాల మార్కెట్లను వణికిస్తున్నాయి. సెన్సెక్స్ 961 పాయింట్లు, నిఫ్టీ 317 పాయింట్లు నష్టపోయా యి. ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో సెన్సెక్స్ దాదాపు 2300 పాయింట్లు, నిఫ్టీ 750 పాయింట్ల వరకు లేదా 2.5-3 శాతం మేర పతనమయ్యాయి. సోమవారం నుంచి ఈ పతనం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని వెల్త్‌మిల్స్ సెక్యూరిటీస్ డైరెక్టర్ క్రాంతి బత్తిని హెచ్చరించారు. ముఖ్యంగా ముడి చమురు ధరలు బ్యారెల్ 80 డాలర్లు దాటితే భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందని ఆయన విశ్లేషించారు. ఐటి మినహా ఆటో, చమురు, ఫైనాన్షియల్, ఎఫ్ఎంసిజి రంగాలు ఇప్పటికే అమ్మకాల ఒత్తిడిలో ఉన్నాయి.

# ఆ కోపమేదో వాటిపై ప్రదర్శించాలి...

తమ దేశ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీని హతమార్చడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఆత్మరక్షణ విషయంలో తమకు ఎలాంటి పరిమితులు, హద్దులు లేవని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణకు ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ మీడియా సంస్థ అల్ జజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అరాగ్చీ మాట్లాడుతూ.. తమ సుప్రీం లీడర్‌ను హత్య చేయడం చాలా తీవ్రమైన చర్య అని అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను బాహాటంగా ఉల్లంఘించాయని ఆరోపించారు. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో ఘర్షణలు మరింత సంక్లిష్టంగా, ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఆత్మరక్షణలో భాగంగా అమెరికా దురాక్రమణకు ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కేవలం అమెరికా బలగాలు, సైనిక స్థావరాలనే లక్ష్యంగా చేసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ దేశాలతో తమకు ఇబ్బందులు లేవని, వారితో స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలపై ఆయా దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. కొన్ని దేశాలు



తమపై ఆగ్రహంగా ఉన్నాయని, అయితే ఈ యుద్ధాన్ని ఇజ్రాయెల్, అమెరికాలే మొదలు పెట్టాయని, కావున ఆ కోపమేదో వాటిపై ప్రదర్శించాలన్నారు. దాడులను ఆపాలని తమపై కాకుండా ఆ రెండు దేశాలపై ఒత్తిడి తీసుకురావాలని అరాగ్చీ హితవు పలికారు. దేశంలో నాయకత్వ మార్పు ప్రక్రియపై మాట్లాడుతూ.. సుప్రీం లీడర్ ఎన్నిక విధివిధానాల గురించి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపర్చి ఉన్నట్లు తెలిపారు. కొత్త లీడర్‌ను ఎన్నుకునే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ప్రతిదీ న్యాయ వ్యవస్థ, రాజ్యాంగానికి అనుగుణంగా కొనసాగుతుందని తెలిపారు.

# ప్రాసెసింగ్ ఫీజూ తక్కువే.. 8.75 శాతం వడ్డీకే లోన్




వివిధ ఆర్థిక అవసరాలకు చాలా మంది బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకుంటున్నారు. బ్యాంకులు సైతం మెరుగైన క్రెడిట్ స్కోరు (750 పైన) ఉన్న వారికి తక్కువ వడ్డీ రేట్లకే ఈ రుణాలను ఇస్తున్నాయి. ఆన్‌లైన్లో కూడా వీటి కోసం అప్లై చేయవచ్చు.

బ్యాంకులు కొన్ని సందర్భాల్లో పరిమిత కాలానికి స్పెషల్ వడ్డీ రేట్లను అందిస్తుంటాయి. అంటువంటి ఆఫర్ సమయాల్లో లోన్ కోసం దరఖాస్తు చేసుకుంటే తక్కువ వడ్డీ రేటుతో రుణాన్ని పొందవచ్చు. పేరున్న ప్రముఖ కంపెనీల్లో పని చేసే వారికి పర్సనల్ లోన్లపై వివిధ బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లు వసూలు చేస్తుంటాయి.

అందుకే లోన్ కోసం దరఖాస్తు చేసే ముందు వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లను, ప్రాసెసింగ్ ఫీజులను సరిపోల్చి చూసుకోవాలి. వ్యక్తిగత రుణాలపై వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లు తెలుసుకుంటే తక్కువ వడ్డీ వసూలు చేసే బ్యాంకులో లోన్ తీసుకోవచ్చు. ప్రస్తుతం అన్ని బ్యాంకుల్లోకెల్ల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ అత్యల్ప వడ్డీ రేటు ఆఫర్ చేస్తున్నాయి. ఈ రెండు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 8.75 శాతం నుంచే మొదలవుతున్నాయి. అలాగే ఇందులో ప్రాసెసింగ్ ఫీజు సైతం 1 శాతం వరకే ఉంది. మంచి క్రెడిట్ స్కోర్ ఉన్న వారు కనిష్ఠ వడ్డీ రేటుకే లోన్ పొందవచ్చు. యాక్సిస్ బ్యాంకులో పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 9.50 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇందులో ప్రాసెసింగ్ ఫీజు 2 శాతం వరకు ఉంటుంది.

పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో వడ్డీ రేటు 9.60 శాతం నుంచి ప్రారంభమవుతుండాగ ప్రాసెసింగ్ ఫీజు 1 శాతం వరకు ఉంది.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వడ్డీ రేటు 9.65 శాతం నుంచి మొదలవగా 1 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజు ఉంది. కెనరా బ్యాంకులో వడ్డీ రేటు 9.70 శాతం నుంచి మొదలవగా ప్రాసెసింగ్ ఫీజు 0.5 శాతంగా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేటు 9.95 శాతం నుంచి వడ్డీ మొదలవుతుండగా ప్రాసెసింగ్ ఫీజు 2 శాతం వరకు ఉంటుంది. యూకో బ్యాంకులో వడ్డీ రేటు 9.95 శాతం నుంచి ప్రారంభమవుతుండగా ప్రాసెసింగ్ ఫీజు 1 శాతం వరకు ఉంది.

# అన్‌లిస్టెడ్ కంపెనీల జాబితాలో రిలయన్స్ రిటైల్ అగ్రస్థానం




దేశీయ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కాకుండా ఉన్న కంపెనీల్లో రిలయన్స్ రిటైల్ సంస్థ భారీ ఆదాయంతో అగ్రస్థానం సొంతం చేసుకుంది. జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా విడుదల చేసిన అన్‌లిస్టెడ్ జెమ్స్-2026 జాబితాలో రిలయన్స్ రిటైల్ రూ. 2.7లక్షల కోట్ల భారీ ఆదాయంతో దేశంలోనే అతిపెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీగా అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత రూ. 83,105 కోట్ల ఆదాయంతో ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రెండో స్థానం దక్కించుకుంది. ఈ జాబితాలో దేశంలోని 100 పెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి, ఇవి ఒక్కొక్కటి కనీసం రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా నివేదిక ప్రకారం, రూ. 66,000 కోట్లతో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మూడో స్థానంలో ఉంది.

# ఇన్వెస్టర్ల హాట్ ఫేవరేట్‌గా మారిన తేజస్ నెట్వర్క్..

టాటా గ్రూప్‌కు చెందిన టెలికాం ఎక్విప్‌మెంట్ తయారీ సంస్థ తేజస్ నెట్‌వర్క్ షేర్లు ప్రస్తుత స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్టర్ల హాట్ ఫేవరెట్‌గా నిలిచాయి. ప్రస్తుతం ఇండియా వేగంగా డిజిటల్ విప్లవం దిశగా అడుగులు వేస్తుండగా.. స్వదేశీ టెక్నాలజీ ఉత్పత్తులకు డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'పీఎల్ఐ' పథకాల ద్వారా దేశీయంగా టెలికాం పరికరాలను తయారు చేసే కంపెనీలకు విపరీతమైన ప్రోత్సాహం లభిస్తోంది. ఈ నేపథ్యంలో, తేజస్ నెట్‌వర్క్ తన వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంటూ, భారీ ఆర్డర్లను దక్కించుకోవడంలో సక్సెస్ సాధించింది. ఫలితంగా మార్కెట్ ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ ఈ షేర్ వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ కంపెనీ షేర్ ధర పెరగడానికి ప్రధాన కారణం 5ఉ నెట్‌వర్క్ విస్తరణ. దేశవ్యాప్తంగా 5ఉ సేవలను వేగవంతం చేసే క్రమంలో బీఎస్ఎన్ఎల్ (ఃూఔఏ) వంటి ప్రభుత్వ సంస్థలతో




పాటు ప్రైవేట్ టెలికాం ఆపరేటర్ల నుండి కూడా తేజస్ నెట్‌వర్క్‌కు భారీ ఆర్డర్లు అందుతున్నాయి. టాటా సన్స్ ఈ కంపెనీలో ప్రధాన వాటాదారుగా ఉండటం వల్ల, మేనేజ్‌మెంట్ పరంగా, ఆర్థికంగా ఈ సంస్థకు గట్టి భరోసా లభిస్తోంది.

# మూడో త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి 7.8 శాతం




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి సంబంధించి దేశ జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదైనట్టు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కొత్త సిరీస్‌లో జీడీపీ డేటాను విడుదల చేసిన కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన వృద్ధి గతేడాది కాలంలో నమోదైన 7.4 శాతం కంటే ఎక్కువగానే ఉందని తెలిపింది. గతంలో జీడీపీ డేటాను 2011-12 బేస్ సంవత్సరంతో లెక్కించేవారు. వృద్ధిని పాత వివరాలతో కాకుండా ఇటీవలి ఆర్థిక పరిస్థితులతో పోల్చారు. ఈ కొత్త సిరీస్‌లో జీఎస్?టీ పన్ను రికార్డులు, ఈవాహన్ డేటాతో పాటు ఇంటి పనులు చేసే మనుషుల గురించి, డ్రైవర్ల సేవలను కూడా చేర్చారు..

# అమెరికా అసలు లక్ష్యం చమురు నిక్షేపాలు..!




లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. కారకాస్‌పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపె ట్టింది.తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదు రో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. ఏ న్యాయశా స్త్రంలో నూ ఒక దేశాన్ని మరో దేశం నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు.ఆర్థిక, రాజకీయ "సంస్కరణ లు" చేపట్టాలని, అందుకు వెనిజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. దీనంతటిఅసలు ఉద్దేశం వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం.అమెరికా చర్యను ఐరాస ఖండించింది. ప్రపంచ ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అనిచెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీఈ దుర్మార్గాన్ని ఖండించకుండా మోన ముద్ర దాల్చారు. తాను భారత్‌పట్లసంతోషంగా లేననిట్రంప్ ప్రకటించాడు. అతగాడిని "సంతుష్టీ కరించేందుకే" మోన దౌత్యమా! మొత్తానికి మోడీ అమెరికా పట్ల వ్యవహరిస్తున్న తీరు అలీన విదేశాంగ విధానానికి పూర్తి వ్యతిరేకమైనది.

మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనేఅంశాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. కొన్ని నెలల పాటు మదురో నివశించే భవనం లాంటిదే ఒకటి ఏర్పాటు చేసి రెక్కీ నిర్వహించారని, మదురో సిబ్బందిని ప్రలోభపెట్టి వివరాలు తెలు సుకున్నట్లు చెబుతున్నారు. అవహరణ సమయం లో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణిం చారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగజ్, ఆమె సోదరుడు జార్జి ఇద్దరూ వామపక్ష గెరిల్లా కుటుంబం నుంచి వచ్చిన వారే. మదురో పాలకుడైతే జార్జి విధానాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్నాడు. వారి తండ్రి జార్జి ఆంటోనియో రోడ్రిగజ్ 1970వ దశకంలో వెనిజులా నిరంకుశత్వాన్ని వ్యతిరేకించిన గెరిల్లా పోరాట యోధుడు. అతన్ని పట్టుకొని పోలీసులు కస్టడీలో చంపివేశారు. డెల్సీ అమెరికా విదేశాంగ మంత్రితో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు వచ్చాయి. ఇవి ఛావెజ్ అభిమానుల్లో అనుమానాలు రేకెత్తించటానికి ఎత్తుగడగా వ్యాపింపచేసినవి కూడా కావచ్చు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్థించని నియంతలు లే రు, మారణకాండ లేదు. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచా నికి ఎలాంటి ముప్పురానుందో! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్ యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా "ప్రజాస్వామిక ముసుగు" వేసుకు న్న దేశాలేవీ అడ్డుకోలేదు, అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కు మనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తరువాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు ? తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని అనుభవం తేల్చింది. అందుకుగాను అంతకు ముందు నాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటి తోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదంగా చరిత్రలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులా లపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్న దిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు

పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది. వెనిజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా "ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన నెలకొల్పే చర్య"గా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. అమెరికా చెప్పిన కట్టుకతలనే వల్లిస్తున్నాయి. ఒక పథకం ప్రకారం వెనిజులాలో తన తొత్తు మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి ఇప్పించిన అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుక పలుకులు పలికిస్తున్నది. పశ్చిమ దేశాల మీడియాకు అవే వేదవాక్కులుగా చెబుతున్నది. వెనిజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు చివరికి అమెరికా సంస్థలు కూడా చెప్పలేదు. డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఏ) తాజా నివేదికలో ఒక పేరాలో మాత్రమే పేర్కొన్నది. ఐరాస వంద పేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఐరోపా సమాఖ్య నివేదికలో కూడా అంతే. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ రోత పాటలను పాడుతున్నాయి. గత పాతిక సంవత్సరాలుగా వెనిజులా కొరకరాని కొయ్యగా తయారైంది. క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మన దేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది. ట్రంప్ ఎలాంటి శషభిషలు లేకుండా తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. కట్టుకథలు చెప్పినా నమ్మే స్థితిలో ప్రపంచం లేదు, శాసించేదిగా అమెరికా లేదు. ఇప్పటికీ బలమైన శక్తిగా ఉన్నప్పటికీ అదుపు చేసే శక్తి దానికి లేదు. ఇంకా ఆలశ్యం చేస్తే ఉన్న పట్టుకూడా జారిపోయేట్లు ఉన్నదని భావించి అమెరికా తెగింపుకు దిగింది. భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డుపడుతుండటంతో క్రమంగా అమెరికా వాటిని నాశనం చేస్తున్నది. వెనిజులాను ఆక్రమించటం దాని బలహీనతకు చిహ్నం తప్ప బలానికి కాదు. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడించింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది. ఈ రెండూ కలసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి. అమెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నా యి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బ తీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాలలో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనిజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు. మరో ప్రధాన సరఫరాదా రు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేం దుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి.

అయితే అది జరగాలంటే అనేక చిక్కుముడులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరో మలుపు తిరుగుతాయి. మొత్తం మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరక్కుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉంది. భారత్ మీద తాను ఆగ్రహంగా ఉన్నట్లు వారికి తెలుసని ఈ సందర్భంగా ట్రంప్ చేసిన ప్రకటన నరేంద్ర మోడీని మరింతగా ఇరకాటంలోకి నెట్టింది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపివేయించానని పదే పదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒకవైపు పాకిస్తాన్, మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు. అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవి నుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. ఇదే ఆఖరిదీ కాబోదు. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు మన ముందు న్నాయి. అమెరికా దుర్మార్గాలకిది పరాకాష్ట. యావత్ ప్రపంచం ఏకమై వీటిని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# అడవి దారిలో నడిచి.. అంగన్‌వాడీ నడిపి




మొన్నీమధ్య 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆఫీసుకు ప్రతిరోజూ విమానంలో ప్రయాణిస్తున్న మహిళ గురించి వార్తల్లో వచ్చింది. ఆమె వృత్తినిబద్ధతను అందరూ కొనియాడారు. లక్షల్లో జీతం సంపాదిస్తున్న ఆమె జీతంలో చాలా భాగం ప్రయాణానికే ఖర్చు పెడుతోందని ఆశ్చర్యపోయారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకుంటున్న అన్నాలక్ష్మి అనే మహిళ అంత జీతం అందుకోవడం లేదు. అంతెత్తున విమానంలోనూ ప్రయాణించడం లేదు. చిన్నార్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉన్న మారుమూల థయన్నకుడి గ్రామ అంగన్వాడీ కార్యకర్తగా రూ.12,500 జీతానికి ఆమె పనిచేస్తోంది. 17 ఏళ్లుగా ఆ కేంద్రంలో పిల్లలకు విద్య చెప్పేందుకు ఆమె ప్రతిరోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తోంది. ఆ దారిలో 6 కిలోమీటర్ల మేర రహదారే లేదు. వన్యమృగాలు ఏ వైపు నుండి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మొన్నీమధ్యే ఫిబ్రవరి 6న ఓ గిరిజనుడిని అడవి ఏనుగు దాడి చేసి చంపేసింది. ఈ ఘటన జరిగిన తరువాత కూడా అన్నాలక్ష్మి ఆ దారి గుండానే ప్రయాణించింది. పదిరోజుల క్రితం, ఆ వ్యక్తిని చంపిన ఏనుగు అన్నాలక్ష్మిని కూడా వెంబడించింది. ఎలాగోలా దాన్ని నుండి తప్పించుకుని మరుసటి రోజు మళ్లీ యథావిధిగా తన ప్రయాణాన్ని కొనసాగించింది ఆమె.

'2007లో 21 ఏళ్ల వయసులో అంగన్వాడీ కార్యకర్తగా ఇక్కడికి వచ్చాను. ఈ ప్రాంతంలోని గిరిజనులు నా జీవితంలో భాగమైపోయారు. మా ఇంటి నుండి అంటే పల్లానాడు నుండి ఉదయం 6:45కి బయల్దేరతాను. మరయూర్ టౌన్ నుండి చిన్నర్ కేంద్రానికి చేరుకుంటాను. అక్కడికి నుండి అంగన్వాడీకి వెళ్లేందుకు మొత్తం 16 కిలోమీటర్లలో 6 కిలోమీటర్లు అడవిగుండా ప్రయాణించాలి. ఇదొక్కటే దారి. తిరిగి మళ్లీ 5 గంటలకు నేను ఇంటికి చేరేవరకు నా ఫోను సిగల్స్ కూడా పనిచేయవు. అంటే మార్గమధ్యంలో నాకు ఏదైనా ప్రమాదం జరిగినా బయట వ్యక్తులకు వెంటనే తెలియదు' అని అన్నాలక్ష్మి తన రోజువారీ దినచర్య గురించి చెబుతున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ దారిలో ప్రయాణి స్తున్న అన్నాలక్ష్మి అక్కడి గిరిజన కుటుంబాల్లో ఒకరిగా మారిపో యారు. వారితో మాట్లాడుతూ వన్యప్రాణుల కదలికలు,తప్పించుకో వడం వంటి ప్రాణరక్షణ చర్యలను తెలుసుకున్నారు. 'గిరిజనుల నుండి పొందిన ఆ అవగాహనతో జంతువుల పాదముద్రలు గమనిస్తూ వెళతాను. అయినా దాడి జరుగుతూనే ఉంటుంది. నా సహాయకురాలు అల్ఫోన్సాతో వెళ్తున్నప్పుడు మొన్నీమధ్యే ఓ అడవి ఏనుగు మమ్మల్ని వెంబడించింది. చెట్ల చాటున, రాళ్ల మాటున దాక్కుని ఎలాగోలా దాన్నినుండి తప్పించుకున్నాం' అని ఇటీవల జరిగిన ప్రమాదం గురించి ఆమె గుర్తుచేసుకున్నారు.

సాధారణంగా గిరిజన ప్రాంతాల్లో చదువు నేర్చుకునేందుకు పిల్లలను బడికి పంపరు. ఈ విషయం గురించి అన్నాలక్ష్మి తన అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. 'ఇక్కడి ప్రజలు తమ పిల్లలను ఓ గుడ్డలో చుట్టుకుని వీపుకి తగిలించుకుని తాము పనిచేసే చోట్లకి తీసుకెళ్లిపోయేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. తల్లులతో అడవిలోకి వెళ్లేకంటే నాతో స్కూలుకి రావడానికే పిల్లలు ఇష్టపడుతున్నారు' అని అన్నాలక్ష్మి గర్వంగా చెప్పారు.

ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న అన్నాలక్ష్మి ఇప్పుడు ఇద్దరు బిడ్డల తల్లి. ఒకపక్క ఇంటిని చూసుకుంటూ, పిల్లల సంరక్షణ చేస్తూ ప్రమాదకర పరిస్థితిల్లో ఉద్యోగం చేయడం అంత ఆషామాషీ కాదు. '2016లో ఇంటికి తిరిగివస్తుండగా రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. నేను మరయూర్ టౌన్ ఆస్పత్రిలో చేరిన సాయంత్రానికి గాని మా కుటుంబసభ్యులకు తెలియలేదు.

# తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి..!?



తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

గుంటూరు: ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది.

వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ సామాజిక వర్గానికి చెందిన కొడాలి నానికి మంత్రి పదవి ఇచ్చారు. కానీ విస్తరణలో భాగంగా తీసేసారు. వల్లభనేని వంశీ మోహన్ లాంటి నేతలు వైసీపీలోకి ఫిరాయించారు. కరణం బలరాం వంటి సీనియర్ను ప్రలోభ పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దేవినేని అవినాష్ వంటి నేతకు ప్రోత్సహించారు. అయితే అదే సమయంలో కమ్మ సామాజిక వర్గం మూలాలపై దెబ్బ తగలడంతో

వారు వీటిని పరిగణలోకి తీసుకోలేదు. ఒకరిద్దరు నాయకుల తప్ప కమ్మ సామాజిక వర్గాన్ని తొక్కేసారన్న ఆరోపణలను మూటగట్టుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి దీని పర్యవసానాలు తెలిసాయి. అందుకే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వల్లభనేని వంశీని పరామర్శించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చాలామందికి నచ్చలేదు. కొంతమంది సీనియర్లకు కూడా ఇది మింగుడు పడలేదు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి వల్లభనేని వంశీ లాంటి నేతలు కారణం.

# లెబనాన్‌పై దాడులు మానవ హక్కుల ఉల్లంఘనే..!

ఐరాస: లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిషనర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు.

# చెమటకాయలు పోవాలంటే..



వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే అతి ముఖ్యమైన సమస్యల్లో చెమటకాయలు ఒకటి. వీటి కారణంగా చర్మం దురద పెట్టటమే కాకుండా మృదుత్వాన్నికోల్పోతుంది. కొన్ని సహజసిద్ధ మైన చిట్కాలను పాటిస్తే చాలా సులభంగా చెమటకాయల నుంచి బయట పడొచ్చు. పెరుగు : చెమట కాయలు ఉన్న ప్రదేశంలో చల్లని పెరుగుని అప్లై చేసి 15 నిమిషాలు ఉంచాలి. తరువాత చల్లని నీటితో కడిగేసి మెత్తటి బట్టతో అద్దాలి.పెరుగులో సహజంగాఉండేయాంటీ బ్యాక్టీరి యల్,యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ చెమటకాయలు రాకుండా చేస్తాయి. 200 ఎంఎల్ రోజ్ వాటర్‌లో నాలుగు టేబుల్ స్పూన్ల తేనె, 200 ఎంఎల్ ప్యూర్ వాటర్ కలపాలి. బాగా కలిపి ఐస్ ట్రేలో పోసి ఫ్రీజ్ చేయాలి. ఇవి క్యూబ్స్‌లా అయ్యాక నాలుగైదు క్యూబ్స్ తీసుకుని పల్చని మస్లిన్ బట్టలో చుట్టి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో మృదువుగా అద్దాలి. రోజ్ వాటర్ చర్మం పీహెచ్ బ్యాలెన్స్‌ని మెయింటెయిన్ చేస్తుంది. ఎక్కువగా ప్రొడ్యూస్ అయ్యే ఆయిల్‌ని కంట్రోల్ చేస్తుంది.

గంధం : గంధానికి చల్లని ఫుల్ ఫ్యాట్ మిల్క్ కలిపి ఆ మిశ్రమాన్ని చెమట కాయలు ఉన్న ప్రదేశంలో పట్టించి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి.

ముల్తానీ మిట్టి : మూడు టేబుల్ స్పూన్ల ముల్తానీ మిట్టిలో రెండు టీ స్పూన్ల పుదీనా పేస్ట్ కలిపి తగినన్ని చల్లని పాలు పోసి స్మూత్ పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని చర్మం మీద అప్లై చేసి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి.

కలబంద : చెమటకాయలు ఉన్న ప్రదేశంలో కొంచెం కలబంద గుజ్జు రాస్తే త్వరగా తగ్గిపోతాయి. కలబందలో ఆస్ట్రిజెంట్ లక్షణాలు ఉండటం వలన చెమటకాయలు త్వరగా తగ్గటానికి సహాయపడతాయి. చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లను కూడా తగ్గిస్తుంది.

టీ ట్రీ ఆయిల్ : టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి .కొంచెం టీ ట్రీ ఆయిల్‌ను తీసుకుని దానికి కొంచెం నీటిని కలిపి మిశ్రమంగా తయారు చేయాలి. ఆ మిశ్రమంలో కాటన్ బాల్‌ను ముంచి చర్మంపై రాస్తే చెమట కాయలు చాలా త్వరగా తగ్గిపోతాయి.

వెనిగర్ : టిష్యూ పేపర్‌ను తీసుకుని వెనిగర్‌లో ముంచి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో అద్దాలి. ఇలా చేస్తే చెమట కాయలు త్వరగా తగ్గిపోతాయి. లవంగ నూనె : కాటన్ బాల్‌ను తీసుకుని లవంగ నూనెలో ముంచి చెమటకాయలు ఉన్న ప్రదేశంలో రాస్తే చెమట కాయలు తగ్గుముఖం పడతాయి. తరచూ ఇలా చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.


# హైడ్రేటెడ్‌గా ఉంటేనే.. అందం!



వేసవి వేడి.. మీ చర్మం తేమను కోల్పోయేలా చేస్తుంది. చర్మం పొడిబారి.. అందం బీటలు వారుతుంది. అంతేకాదు.. సూర్యుడి హానికరమైన యూవీ కిరణాలు.. చర్మంలో మెలనిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. తద్వారా చర్మం రంగు మారడంతోపాటు ముఖంపై నల్ల మచ్చలూ ఇబ్బంది పెడుతాయి. వీటినుంచి బయట పడాలంటే.. ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే!

చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి పుష్కలంగా నీరు తాగాలి. రోజుకు కనీసం 8–10 గ్లాసులైనా తీసుకోవాలి. దీనివల్ల శరీరం నుంచి టాక్సిన్స్ బయటికి వెళ్లిపోతాయి. చర్మం లోపలి నుంచి హైడ్రేటెడ్‌గా మారుతుంది. నీటిశాతం అధికంగా ఉండే దోసకాయలు, పుచ్చకాయ, నారింజ, స్ట్రాబెర్రీలను ఎక్కువగా తీసుకోండి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా.. చర్మానికి అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి. ఆహారంలో యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ సి ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవి యూవీ కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తాయి. విటమిన్ సి.. శరీరంలో ఫ్రీరాడికల్స్‌తోపాటు మెలనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది. నల్లమచ్చలు రాకుండా కాపాడుతుంది. ఇక ఎక్కువ సమయంపాటు ఏసీ గదుల్లో ఉన్నా.. చర్మం పొడిబారుతుంది. ఏసీల నుంచి వచ్చే పొడిగాలి.. చర్మంలో తేమను తొలగిస్తుంది. కాబట్టి, ఇంట్లో, కార్యాలయాల్లో హ్యూమిడిఫయర్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఇవి గాలికి తేమను అందించి.. చర్మం ఎక్కువ పొడిగా మారకుండా నిరోధిస్తాయి.చర్మ సంరక్షణ కోసం కలబంద వంటి హైడ్రేటింగ్ పదార్థాలను కలిగిన మాయిశ్చరైజర్లు వాడాలి. ఇవి చర్మం తేమను కోల్పోకుండా కాపాడతాయి. చర్మాన్ని మృదువుగా మార్చడంలో సహాయపడతాయి.వేసవిలోనే కాదు.. ఏడాదంతా సన్‌స్క్రీన్ లోషన్ వాడటం మంచిది. ఇది హైపర్‌పిగ్మెంటేషన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. రసాయనాలు తక్కువగా ఉండే ఉత్పత్తులను ఎంచుకోండి. ఇక వేసవిలో ప్రతి రెండుమూడు గంటలకు ఒకసారి సన్‌స్క్రీన్ లోషన్‌ను అప్లయి చేస్తూ ఉండాలి.

# ఆరోగ్యానికి చిన్నపరీక్ష!



జెస్టేషనల్ డయాబెటిస్.. మహిళల్లో గర్భధారణ సమయంలో కనిపిస్తుంది. చాలామందిలో ప్రసవం తర్వాత తగ్గిపోతుంది. కానీ, మూడింట ఒకవంతు మంది మహిళలు.. డెలివరీ తర్వాత కూడా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారట. ఈ క్రమంలో కాన్పు తర్వాత 'గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్' చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ, చాలామంది మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రసవం తర్వాత పిల్లల కోసమే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. 'టాలరెన్స్ షుగర్ పరీక్ష'కు చాలామంది మహిళలు విముఖత చూపుతున్నారని తాజా పరిశోధన ఒకటి తేల్చింది. కెనడాకు చెందిన లునెన్‌ఫీల్డ్ – టానెన్‌బామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ఈ పరిశోధన వివరాలను 'డయాబెటిస్ కేర్' ప్రచురించింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 'గ్లూకోజ్ టాలరెన్స్' పరీక్ష చేయించుకోవాలంటే.. బాలింతలు రాత్రిపూట ఉపవాసం ఉండి, మరుసటి రోజు ఉదయం పరీక్షకు రావాల్సి ఉంటుంది. శాంపిల్ ఇచ్చిన తర్వాత.. ఆహారం తీసుకొని, మళ్లీ రెండు గంటలపాటు వేచి ఉండి, మరోసారి రక్తం శాంపిల్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో, ఎక్కువ సమయంపాటు వేచి చూడటం, రాత్రిపూట ఉపవాసం.. ఇలాంటి కారణాలతో మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడానికి విముఖత చూపుతున్నారట. ఈ సమస్యను గుర్తించిన అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య.. ఈ పరీక్ష వ్యవధిని ఒక గంటకు తగ్గించాలని సిఫార్సు చేసింది. ఇలా, ఒక గంటలో పూర్తిచేసే పరీక్ష.. రక్తంలో చక్కెర స్థాయిలను కచ్చితంగా అంచనా వేస్తుందని పరిశోధనలో తేలింది. ఇందులో భాగంగా.. 369 మంది మహిళలను ఎంపికచేసింది. వీరిలో కొందరికి ప్రసవానంతరం రెండు గంటల టాలరెన్స్ టెస్ట్ చేయగా.. మరికొందరికి గంటలో పూర్తయ్యే పరీక్ష నిర్వహించారు. ఆశ్చర్యకరంగా.. రెండు రకాల పరీక్షల ఫలితాలు సరిపోలినట్టు పరిశోధకులు వెల్లడించారు. ఈ చిన్న పరీక్షతో భవిష్యత్తులో షుగర్ వ్యాధి ముప్పు నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

# వ్యర్థం కాదు.. బలం!

చెత్తబుట్టలో పడేసే వంటింటి వ్యర్థాలు.. పెరటి మొక్కలకు బలాన్ని ఇస్తాయి. సహజసిద్ధమైన ఎరువుగా పనిచేసి.. మొక్కలు ఏపుగా పెరిగేందుకు సాయపడతాయి. మట్టిసారాన్ని పెంచడంతోపాటు రసాయనాల ముప్పునూ తగ్గిస్తాయి. మరి.. మొక్కల ఎదుగుదలను ప్రోత్సహించే ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా!. %శ్రీ% ఆరోగ్యానికి మేలుచేసే గ్రీన్ టీ.. మొక్కల ఎదుగుదలలోనూ ముందుంటుంది. వేడినీటిలో ముంచి పక్కన పడేసిన 'గ్రీన్ టీ' బ్యాగుల్లోని తేయాకును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇది మొక్కలకు సహజ ఎరువుగా పనిచేస్తుంది. దీన్ని అలాగే మొక్కల మొదళ్లలో వేస్తే సరిపోతుంది. దీంతోపాటు ఒక లీటర్ నీటిలో కొన్ని గ్రీన్ టీ బ్యాగులు వేసి.. కొన్ని గంటల పాటు నాననివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగులను బాగా పిండేసి.. ఆ నీటిని మొక్కలపై పిచికారీ చేయాలి. ఇలా చేస్తే.. మొక్కలు మరింత ఏపుగా పెరుగుతాయి. మొక్కలను చీడపీడల నుంచి కాపాడటంలో ఉల్లిపొట్టు కీలకపాత్ర పోషిస్తుంది. బయట పడేసే ఉల్లిపొట్టును మొక్కల పొదల్లో వేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఐదు లీటర్ల గోరు వెచ్చని నీటిలో 20 – 30 గ్రా. ఉల్లిపొట్టు వేసి.. నాలుగు రోజులపాటు పక్కన ఉంచాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని మొక్కలపై పిచికారీ చేస్తే.. మొక్కలకు బలం వస్తుంది.



తొక్కే కదా!' అని పారేసే అరటి తొక్కలోనూ.. మొక్కలకు అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉంటాయి. అరటిపండు తొక్కల్ని మొక్కల మొదళ్ల వద్ద వేసి.. దానిమీద కొద్దిగా మట్టిని కప్పాలి. కొన్నిరోజులకు ఆ తొక్కలు మట్టిలో కలిసిపోయి.. ఎరువుగా మారుతాయి. ముఖ్యంగా, పూల మొక్కలు విరివిగా పూసేందుకు ఈ ఎరువు అద్భుతంగా పనిచేస్తుంది.

# వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?

మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్‌ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. వాల్ నట్స్‌లో ఆల్ఫా–లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్లు కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా



నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది. చర్మ సంరక్షణకు..: వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది.

# అందానికి ఆహారం



వేసవిలో అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రాసినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి. విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడంతోపాటు ముడతలు పడకుండా చూస్తాయి. ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు.

# తిప్పతీగ రసంలో పసుపు కలిపి తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?




ఆయుర్వేదంలో ఎన్నో రకాల మూలికలు, మొక్కలు మనకు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల మొక్కలు మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతాయి. కానీ అలాంటి ఔషధ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. వాటిల్లో తిప్పతీగ కూడా ఒకటి. తిప్ప తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని

## అనేక వ్యాధులు నయమవుతాయి..!

చాలా సులభంగా గుర్తించవచ్చు. ఈ మొక్క తీగ జాతికి చెందినది. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తిప్పతీగ మనకు ఎక్కువగా కనిపిస్తుంది. తిప్ప తీగ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. ఈ రసంలో కాస్త పసుపు కలిపి తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగ రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక కప్పు నీటిలో కలపాలి. అందులోనే కాస్త పసుపు, మిరియాల పొడి, దాల్చినచెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఈ పదార్థాలు కొందరిలో అలర్జీలను కలిగించవచ్చు. కనుక అలర్జీ సమస్య ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు.

# ఉల్లి, వెల్లుల్లి కలిపితింటే

ఏం జరుగుతుంది? ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? దీనికి నిపుణులు చెబుతున్న సమాధానాలు ఇవిగో%ౌ%రెండిట్లో పోషకాలు: ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది. రెండిట్లోనూ యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, వీటిని కలిపి తీసుకోవడం వల్ల మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పదేపదే జబ్బు పడకుండా ఉంటాం. మైగ్రెయిన్ నుంచి ఉపశమనం: అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవాళ్లు ఉల్లి, వెల్లుల్లిని కలిపి తినాలి. ఇలా చేస్తే కొంతకాలానికి ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, పార్శ్వపు నొప్పి (మైగ్రెయిన్)తో బాధపడుతున్న వారికి కూడా ఈ రెండు మంచి ఔషధాలుగా పనిచేస్తాయి. అయితే, ఇలా కలిపి తినడానికి ముందు డాక్టర్ సలహా తీసుకుని ఆచరించడం మంచిది. కొలెస్ట్రాల్‌కు బై బై: శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు కూడా ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం మంచిది. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తాయి. ఉల్లి, వెల్లుల్లిలో విటమిన్ బి, సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి.



ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.




# 'జబర్దస్త్'కు రీఎంట్రీ ఇచ్చిన నాగబాబు..




ఒకప్పుడు తెలుగు టెలివిజన్‌లో టాప్ రేటింగ్స్‌తో దూసుకెళ్లిన ప్రముఖ కామెడీ షో 'జబర్దస్త్', గత కొంతకాలంగా తన ప్రభావాన్ని కోల్పోయింది. పడిపోయిన రేటింగ్స్‌తో వెనుకబడిన ఈ షోకు మళ్లీ పునర్వైభవం తీసుకొచ్చేందుకు నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా షోకు మొదటి నుంచి పెద్ద దిక్కుగా ఉన్న ప్రముఖ నటుడు నాగబాబును తిరిగి జడ్జ్‌గా తీసుకువచ్చారు. నాగబాబు రాకతో షోలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. "ఈ కుర్చీ ఎప్పటికీ మీదే సార్" అంటూ యాంకర్ రష్మీ ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. తాను షోలో లేకపోయినా ఎప్పుడూ దాని గురించే ఆలోచించేవాడినని, ఎవరైనా తప్పు చేస్తే సెట్‌కు వచ్చి మందలించాలనిపించేదని అన్నారు. ఆయన మాటలు ఈ షోపై తనకున్న అనుబంధాన్ని తెలియజేశాయి. నాగబాబు నవ్వులు టీమ్‌లో కొత్త ఎనర్జీ నింపుతున్నాయని కమెడియన్లు చెబుతున్నారు. ప్రస్తుతం షోలో కొత్త కమెడియన్లు ఎక్కువగా ఉండగా, ఈ అంశాన్ని కూడా స్కిట్లలో సరదాగా ప్రస్తావిస్తున్నారు. మరోవైపు బుల్లెట్ భాస్కర్ స్కిట్‌లో "నేను ఏమైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయ్యానా?" అంటూ వేసిన పొలిటికల్ సెటైర్ కూడా బాగా పేలింది. దీంతో భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని ఉండొచ్చని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు. నాగబాబు తన పాత టీమ్‌ను, ముఖ్యంగా చమ్మక్ చంద్ర వంటి వారిని మళ్లీ వెనక్కి తీసుకొస్తారా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ మార్పులతో జబర్దస్త్ మళ్లీ తన పాత స్థానాన్ని దక్కించుకుంటుందో లేదో చూడాలి.

# తమన్నాతో బ్రేకప్ తర్వాత..
# విజయ్ వర్మ లైఫ్‌లో కొత్త టర్న్..



సినీ పరిశ్రమలో ప్రేమలు, బ్రేకప్‌లు కొత్త విషయం కాదు. కానీ కొన్ని జంటలు విడిపోతే మాత్రం అభిమానులకు జీర్ణించుకోవడం కష్టమే. అలాంటి జంటల్లో విజయ్ వర్మ – తమన్నా భాటియా ఒకటి. దాదాపు రెండేళ్ల పాటు గాఢమైన ప్రేమలో ఉన్న ఈ జంట త్వరలో పెళ్లి చేసుకుంటారని అభిమానులు భావించారు. అయితే అనూహ్యంగా వీరిద్దరూ విడిపోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇద్దరూ కలిసి నటించిన లస్ట్ స్టోరీస్ 2 షూటింగ్ సమయంలోనే దగ్గరయ్యారు. ఆ తర్వాత పలు సందర్భాల్లో తమ సంబంధాన్ని పరోక్షంగా అంగీకరించారు. అయితే 2025 ప్రారంభం నుంచి వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని వార్తలు వినిపించాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో అభిప్రాయ భేదాలే బ్రేకప్‌కు కారణమని బీటౌన్‌లో టాక్ వినిపించింది. తమన్నా తన సోషల్ మీడియా ఖాతాల నుంచి విజయ్‌తో ఉన్న ఫోటోలను తొలగించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. 2025 మార్చి నాటికి వీరిద్దరూ అధికారికంగా విడిపోయినట్లు సమాచారం. తమన్నాతో విడిపోయిన కొద్ది కాలానికే విజయ్ వర్మ మరో నటితో కలిసి తిరుగుతుండడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబైలో విజయ్ వర్మ, అలియా ఖురేషితో కలిసి డిన్నర్‌కు వెళ్లిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరూ కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లడం వంటి విజువల్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. గతంలో విజయ్ వర్మ, ఫాతిమా సనా షేక్‌తో డేటింగ్ చేస్తున్నారనే రూమర్స్ కూడా వినిపించాయి. అయితే తాజా పరిణామాలతో అలియా ఖురేషితో కొత్త బంధం మొదలైందా? అనే అనుమానాలు నెటిజన్లలో వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం విజయ్ నటిస్తున్న 'మట్కా కింగ్' సిరీస్‌లో అలియా కూడా భాగం కావడం గమనార్హం. షూటింగ్ సమయంలో ఏర్పడిన పరిచయం మరింత దగ్గరగా మారిందనే ప్రచారం జరుగుతోంది. అలియా ఖురేషి బాలీవుడ్‌లో ఎదుగుతున్న యువ నటి. షారుఖ్ ఖాన్ నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం జవాన్‌లో కీలక పాత్రలో కనిపించింది. అందులో 'జాన్వి' పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. నటిగానే కాకుండా, అలియా ఒక మంచి గాయని, సాంగ్ రైటర్ కూడా. వెబ్ సిరీస్‌ల ద్వారా కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదిస్తోంది. ప్రస్తుతం విజయ్ వర్మ, అలియా ఖురేషి డేటింగ్ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటనలేదు. ఇవి కేవలం రూమర్స్ మాత్రమేనా, లేక నిజంగానే కొత్త ప్రేమ కథ మొదలైందా అన్నది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# 29 ఏళ్లకే కన్నుమూసిన నటి దివ్యాంక సిరోహి..



ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువ నటి దివ్యాంక సిరోహి 29 ఏళ్ల వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. డిగ్రీ పూర్తి చేసిన దివ్యాంక సిరోహి ప్రస్తుతం ఘజియాబాద్లో తన కుటుంబంతో కలిసి నివసిస్తోంది. చిన్న స్థాయి నుండి కెరీర్ ప్రారంభించిన ఆమె, ఉత్తరప్రదేశ్ మరియు హర్యానా ప్రాంతాల్లో లోకల్ భాషల మ్యూజిక్ ఆల్బమ్స్‌లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. దాదాపు 50కి పైగా మ్యూజిక్ వీడియోల్లో నటించిన ఆమె, తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమాల్లో కూడా చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ, హీరోయిన్‌గా ఎదగాలని కృషి చేస్తున్న సమయంలోనే ఈ విషాదం చోటుచేసుకోవడం బాధాకరం. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉండేది. తరచూ తన ఫోటోలు, వీడియోలతో అభిమానులతో టచ్‌లో ఉండేది. ఏప్రిల్ 21 మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స అందుకుంటూనే ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ వార్తతో ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. దివ్యాంక సిరోహి మరణం ఉత్తరప్రదేశ్, హర్యానా సంగీత పరిశ్రమలో కూడా తీవ్ర విషాదాన్ని నింపింది. అనేకమంది సెలబ్రిటీలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆమెకు నివాళులు అర్పిస్తున్నారు. యువ ప్రతిభావంతురాలు ఇలా అర్ధాంతరంగా మృతి చెందడం అందరినీ కలచివేస్తోంది. బాలీవుడ్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలలు కంటున్న సమయంలోనే ఆమె ప్రయాణం ముగియడం నిజంగా విషాదకరం. నిన్న మధ్యాహ్నం ఘజియాబాద్లో ఆమె అంత్యక్రియలు నిర్వహించగా, భారీగా అభిమానులు హాజరై కన్నీటి నివాళులు అర్పించారు. దివ్యాంక సిరోహి ఇలా చిన్న వయస్సులో మృతి చెందడం ఆమె కుటుంబానికి, అభిమానులకు ఇది తీరని లోటుగా మిగిలిపోయింది.

# అప్పులు తీరేనా.. స్లమ్‌డాగ్ వచ్చేనా!



టాలీవుడ్‌లో ఒకప్పుడు సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు..స్టార్ హీరోలందరి హాట్ ఫేవరెట్.. అంటే ముందు వినిపించే పేరు పూరీ జగన్నాథ్. ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న పూరీ ఎంత పెద్ద సినిమాను అయినా చాలా తక్కువ సమయంలో పూర్తి చేయడంలో దిట్ట. అప్పట్లో పూరీ సినిమా అంటే చాలు బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురవాల్సిందే. అయితే కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ప్రస్తుతం ఈ సెన్సేషనల్ డైరెక్టర్ కెరీర్‌లోనే అత్యంత క్లిష్టమైన బ్యాడ్ టైమ్‌ను ఫేస్ చేస్తున్నారు. ఆయన సృష్టించిన వండర్స్ ఒక వైపైతే.. ఇప్పుడు ఆయన చుట్టూ ఉన్న వివాదాలు, ఆర్థిక ఇబ్బందులు మరోవైపు ఉన్నాయి. ముఖ్యంగా స్లమ్‌డాగ్ సినిమా చుట్టూ ఇప్పుడు నెలకొన్న పరిస్థితులు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. 'లైగర్' సినిమాతో అసలు సమస్య మొదలైంది. పాన్ ఇండియా రేంజ్‌లో భారీ అంచనాలతో వచ్చిన ఆ చిత్రం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆ సినిమా నష్టాల వల్ల డిస్ట్రిబ్యూటర్లు రోడ్డున పడ్డారు. ఆ సమయంలో వారికి కొంత వరకు బాధ్యత వహిస్తానని, నష్టపరిహారం అందిస్తానని పూరీ హామీ ఇచ్చారు. కానీ, ఆ తర్వాత ఎంతో నమ్మకంతో చేసిన డబుల్ ఇస్మార్ట్ కూడా బాక్సాఫీస్ వద్ద చేతులెత్తేసింది. దీంతో డిస్ట్రిబ్యూటర్ల కష్టాలు రెట్టింపు అయ్యాయి. మొదటి సినిమా నష్టాలే తీరలేదు అనుకుంటే, రెండో సినిమా కూడా దెబ్బకొట్టడంతో తలనొప్పులు మళ్లీ మొదటికి వచ్చాయి. ఇప్పుడు అసలు కథ స్లమ్‌డాగ్ దగ్గరికి వచ్చింది. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో పూరీ తెరకెక్కించిన ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడో పూర్తయింది. ఈ కాంబినేషన్ మీద ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. కానీ, సినిమా రిలీజ్ చేయడానికి పూరీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పాత బకాయిలు తీరిస్తేనే ఈ సినిమాను థియేటర్లలోకి రానిస్తాం అంటూ డిస్ట్రిబ్యూటర్లు భీష్మించుకుని కూర్చున్నారు. థియేటర్ రిలీజ్ మాత్రమే కాదు, ఓటీటీ డీల్స్ విషయంలో కూడా ఇదే నిబంధన అడ్డుపడుతోంది. బకాయిలు క్లియర్ చేయకుండా ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ కూడా ముందడుగు వేయడం లేదు. ప్రస్తుతం పూరీ ఈ ఆర్థిక సమస్యలను అధిగమించే పనిలో బిజీగా ఉన్నారు. ఎలాగైనా పాత అప్పులను క్లియర్ చేసి, స్లమ్‌డాగ్ సినిమాను ప్రేక్షకులకు అందించాలని చూస్తున్నారు. తన మార్కు డైలాగులతో, క్యారెక్టరైజేషన్‌తో మ్యాజిక్ చేసే పూరీ.. ఈ రియల్ లైఫ్ క్రైసిస్ నుంచి ఎలా బయట పడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒక సినిమా సక్సెస్ అయితేనే ఈ సమస్యలన్నీ తొలగిపోతాయి. మరి విజయ్ సేతుపతి సినిమా పూరీకి ఆ ఊపిరిని ఇస్తుందో లేదో చూడాలి.

# ప్రభాస్ అభిమానిపై దాడి..
## సుదర్శన్ థియేటర్ వద్ద ఉద్రిక్తత.. అసలేం జరిగింది?




హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. 'రెబల్ స్టార్' ప్రభాస్ నటించిన 'డార్లింగ్' సినిమా విడుదలై 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 4K వెర్షన్‌లో గ్రాండ్ గా రీ రిలీజ్ చేయగా.. ఈ వేడుకలతో థియేటర్ ప్రాంగణం ఒక్కసారిగా రణరంగంగా మారింది. ఈ ఘటనలో థియేటర్ యాజమాన్యం ఒక అభిమానిపై దాడికి పాల్పడటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ గొడవకు సంబంధించి రెండు భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. సినిమాలోని కొన్ని పాటలను మేనేజ్‌మెంట్ కట్ చేయడంతో, దానిని ప్రశ్నించినందుకు తమపై సిబ్బంది చేయి చేసుకున్నారని అభిమానులు ఆరోపిస్తుండగా.. మరోవైపు, సదరు వ్యక్తి మద్యం మత్తులో అక్కడి మహిళా సిబ్బందిపై అసభ్యకరంగా ప్రవర్తించాడని, మిడిల్ ఫింగర్ చూపిస్తూ దుర్భాషలాడటం వల్లే తాము స్పందించాల్సి వచ్చిందని థియేటర్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం బాధితురాలికి యాజమాన్యం చికిత్స అందిస్తూనే, నిందితుడిపై కఠిన చర్యలకు డిమాండ్ చేస్తోంది. ఇక భారీ రెస్పాన్స్‌తో హౌస్‌ఫుల్ షోలతో సాగుతున్న ఈ వేడుకల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగడం పట్ల అటు అభిమానులు, ఇటు సినిమా వర్గాలు విచారం వ్యక్తం చేస్తున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.